# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*





Bulk Rate
U.S. POSTAGE

**Address Correction Requested**



November 1995

# తెలుగు జ్యోతి

**************************

సంపుటి:12 నవంబరు 1995 సంచిక:11

**************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

## తెలుగు కళా సమితి

**Board of Trustees**
**1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr. D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221

అట్టమీదిబొమ్మ:

రాకేందువదన

బాపు

## మామాట

ఈ సంవత్సరం జరిగిన దీపావళి కార్యక్రమం బాగుంది. ఎంతో దూరం నుండి వచ్చి 11 మంది కళాకారిణిలు, ఒక కళాకారుడు కూచిపూడినృత్యాలను ప్రదర్శించారు. పూర్తి సమీక్ష పైనెలలో ప్రచురిస్తాము. అయితే ఈ కార్యక్రమాన్ని తిలకించేవారు చాలా తక్కువయ్యారు. మామాలుగా మన దీపావళి కార్యక్రమానికి 400 తక్కువ కాకుండా వచ్చేవారు. చుట్టుప్రక్కల ఎన్నో కార్యక్రమాలుండినందువల్ల, కార్యక్రమతేదీ మార్చినందువల్ల తక్కువమంది వచ్చారేమో. మన ట్రస్టీలు ఎంతో కష్టపడి పకడ్బందీ కార్యక్రమము అందరికీ నచ్చుతుందనే ఏర్పాటు చేశారు. మీరందరూ విచ్చేసి కార్యక్రమాన్నీ జయప్రదం చేస్తే అందరికీ ఉత్సాహంగా ఉంటుంది. ఇంతకుముందు మిడిల్‌సెక్స్ కౌంటీలోని వాళ్ళందరూ వాళ్ళ పిల్లలను పిలుచుకుని వచ్చి, వాళ్ళ చేత జోరురూపకంగా కార్యక్రమాలనిప్పించేవారు. వాళ్ళ పిల్లలు పెద్దవాళ్ళయినకారణంగానో మరే కారణంచేతనో ఈ మధ్య రావడంలేదు. అప్పటి పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. వాళ్ళు కూడా ఎవరూ ముందుకు రావడంలేదు. క్రొత్తగా వచ్చిన వాళ్ళకు ఈ సరదాలు తక్కువ అనిపిస్తోంది. అదీగాక స్కూలు కార్యక్రమాలు, కరాటే క్లాసులు, ఈత క్లాసులు, సాకర్లూ, పియానో క్లాసులకు తీసుకవెళ్లే ఉత్సాహం మన కార్యక్రమాలకు రావడంలో కనిపించడములేదు. అదేగాక పలుకార్యక్రమాలు తమ యిళ్ళదగ్గరే ఏర్పాటుచేయడం వల్ల దూరం కదా అని కూడా రావడము లేదేమో! అయినా మన స్మృతి సంవత్సరానికి రెండు కార్యక్రమాలు, ఉగాది, దీపావళి మాత్రమేగా ఏర్పాటుచేస్తున్నది. అందరూ వస్తే బాగుంటుంది. మరి మీరేమంటారు.....

ఇప్పటికింతేమరి...

ఇట్లు, తమ నేస్తం.....కి.ర.

## విషయసూచిక

| | |
|---|---|
| 1. మామాట.................. | 2 |
| 2. From the President......... | 3 |
| 3. సమస్యాపూరణం...... | 3 |
| 4. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్.... | 5 |
| 5. దారి....బహుమతి కథ... ఎం.వి. లత..... | 6,7 |
| 6. 20 Questions....Bharati Kalasapudi..... | 9 |
| 7. ఏ రాయయినా ఒకటే...కథ...శశి | 10,11 |
| 8. మెఱపులు....వేమూరి వేంకటరామనాధం....... | 13 |
| 9. వ్యోమం..బహుమతి కథ...చిలుకూరి దేవపుత్ర.... | 14,15 |
| 10. Application Form..... | 16 |
| 11. దీపావళి కార్యక్రమం........ | 17 |
| 12. Post Dinner Discussions... V.R. Sola | 18,19 |
| 13. గడియారం....వ్యాసం....శ్రీనివాస్ ఫణికుమార్ డొక్కా. | 20,21 |
| 14. News..... | 23 |
| 15. పిరుగు...బహుమతి కథ...టి.వి. పద్మావతి.... | 24,25 |
| 16. నలుపు....గేయం...గవరసాన సత్యనారాయణ | 27 |
| 17. Oh! Hollowe'en...Venkata C. Manikonda | 28 |
| 18. బుర్రకథ....వడ్లమాని విశ్వనాథ్... | 29 |
| 20. చిన్నమనిషి...గేయం...కనకప్రసాద్ | 31 |
| 21. Matrimonials..... | 32 |
| 22. వాణిశ్రీ కవితలు...........వాణిశ్రీ..... | 32 |
| 23. కుసుమాంజలి...గేయం...ధనికొండ వెంకటేశ్వరి.... | 32 |
| 24. దసరా..గేయం.. దూపాటి శేషకుమారాచార్యులు | 32 |
| 25. ఏమని పాడుదునో...భరాగో | 33 |
| 26. Answers to 20 Questions..... | 34 |
| 27. దీపవతి..గేయం...త్రిపురనేని శ్రీనివాస్.... | 34 |
| 28. My Love...Poem....Bulusu Laxman | 34 |

EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

++++++++++++++++++++++++++++++++++++++++++++

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

==========================================

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

## FROM THE PRESIDENT

NOVEMBER 1995

Dear Members & Guests:

The Deepavali Program and the Kuchipudi Dance Competition held at New Brunswick High School on November 5, 1995, was a huge success. Twelve dancers from five states participated and due to the high quality of all the performers the judges had a difficult time in deciding the three finalists. Our thanks to all the contestants, their parents and the judges for their patience and cooperation as this was our first attempt in hosting the dance competition. As a result of the favourable response, we have decided to make the dance competition an annual event. I would also like to thank the donors of the first three prizes - Vemuri Chandravati Trust, Shanthi Travel-American Express and Ramakrishna and Savitri Jonnada. They have all agreed to continue to donate the first three prizes in the coming years. We are also grateful to Kidambi Raghunathan for his donation of $25.00 to each of the remaining nine participants, and a $100.00 award each to Gutti Srinivas and Prashant Kocherlakota by Dr. K.V. Rao and Jyothi Rao.

I am also happy to report we have received cash donations from a number of our members to defray the cost of our Deepavali Program. The list of names and the amounts donated by each of them will be published in the December issue of Telugu Jyothi. The two emcees, Ponnaluri Parvati and Kidambi Raghunath did an outstanding job in moving along the program according to schedule and completing it on time inspite of the late start. A number of volunteers helped us in preparing lunch for the function and many others did an excellent job in the dining room, on stage, and at the reception desk. Names of all the volunteers will be listed in the next issue. Several of the volunteers were new members who were very anxious to help and we hope that more of these younger members continue to aid us in our future programs. Once again, on behalf of all of us THANK YOU!

Nomination forms for the election of new trustees were mailed in the last week of October, 1995. The Nominations Committee headed by Dr. K.V. Rao has received some of these nominations and are in the process of finalizing the Board of Trustees for the 1996-1997 Term.

Satyam Srikonda, President

క్రొత్త శీర్షిక

## సమస్యాపూరణం

నిర్వహణ – శేషం సుప్రసన్నాచార్యులు

Sirpur-Kagaznagar, AP

(ఈ శీర్షికలో ప్రతినెలా కొన్ని సమస్యలు యివ్వబడుతాయి. ఎవరైనా ఈ సమస్యలను పద్యరూపంగా పూరించవచ్చును. పూరించిన సమస్యలను పై సంచికలో ప్రచురింపబడుతాయి. సమస్యలను కూడా ఎవరైనా పంపవచ్చును. సమస్యల యితివృత్తంలో తుది నిర్ణయం సంపాదకులదే. పాఠకులు పూరించడానికి రెండు నెలలు గడువిస్తున్నాము.)

సమస్య 2 : అమెరికాలో ఆంధ్రులు అప్పులైరి.

సమస్య 3 : కన్నులు నాల్గుగల్గి దశకంధరుడేగెను శాంతిదూతయై.

ఇంతకుముందు పూర్తిచెయ్యబడిన సమస్యలు. పూరించినవారు నిర్వాహకులే.

జోకుల్ వేయుచు సత్యమున్ విడిచి మోజుల్ హెచ్చి వాగ్ధాటితో
మూకల్ జేరుచు సాగునేతలు జనామోదమ్ము కాంక్షించుచున్
పాకల్ జేరుచు 'ఒట్ల'కై మరిగి స్వార్థమ్ము క్షీణింపగా
కాకా పట్టు కాళ్ళుబట్టుట సుసంస్కారంబుగా వెల్గెడిన్.

కాకుల్, గ్రద్దలవోలె నీచమగు దుష్కార్యక్రియాశీలురై
పీకల్ నొక్కుట, భార్యలన్ విడుట, దుష్ప్రేలాపముల్ జేయుటల్
కోకల్ లాగుట, మాంసమున్ దినుట, ముక్కోపంబు చూపించుటల్
బాకాలూదుట, డప్పుగొట్టుట, సురాపానంబు, జూదంబులున్
కాకా పట్టుట, కాళ్ళు బట్టుట సుసంస్కారంబుగా వెల్గెడిన్.

గతంలో పూరింపబడిన కొన్ని దత్తపదులు.

అందము, చందము, మందము, విందము, భరతమాత వర్ణన

అందము చిందులేయు భరతావని దేహము రక్తసిక్తమై
చందము కోలుపోయినది జాలము వీడుచు నిద్రలేపుడి
మందపు బుద్ధులార మతి మర్ధన జేసెడి సత్యవాక్కులన్
విందము రండి రండిటకు ప్రేమగ మాతను గౌరవింపగన్.

రెమ్మ, కొమ్మ, అమ్మ, బొమ్మ – భారతీయుల కర్తవ్యం

రెమ్మలు రాష్ట్రమ్ములగును
కొమ్మలు స్వాభావనలగు కోటి ప్రజలకున్
అమ్మయె భారతి మనకిల
బొమ్మల వలె వ్యర్థమవక పూజించుమిలన్.

--------------------------------

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- Business
- Executive
- Professional
- Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# హైదరాబాదు లేఖ - నవంబరు - 95

వానలు ! టపాకాయలు తడిసిపోయాయి. విజయదశమి, దీపావళి ఉత్సవాలు హడావిడిగా జరిగిపోయాయి. గుజరాత్‌లోని బి.జె.పి ప్రభుత్వం సంక్షోభంలో పడి, ఆ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసింది. ఈ ఉత్తరం వ్రాస్తున్న రోజున కొందరు ఎం.ఎల్.ఏ.లు చంద్రబాబు శిబిరంనుండి మామగారి శిబిరంలోకి దూకారు. రాష్ట్ర మంత్రివర్గం విస్తరింపబడింది. చంద్రబాబు - దగ్గుపాటి వర్గాల మధ్య బొత్తిగా పడటంలేదు. జ్యోతిష్కుడు ఎన్.టి.ఆర్ వర్గం ఎం.ఎల్.ఏ మాజీమంత్రి అయిన బి.వి. మోహనరెడ్డి, బాబు మంత్రివర్గం నవంబరులో పతనమవుతుందని జోస్యం చెప్పారు.

రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల ట్రాన్స్‌పోర్టుపై నిషేధం విధించారు. మద్యనిషేధం అమలులో ఉన్నా విస్కీ, సారాలు యధావిధిగా దొంగచాటుగా కావలసినవారికి అందుతూనే ఉన్నాయి. విశ్వహిందూపరిషత్ మళ్ళీ ఏకాత్మతారథాలను దేశమంతా తిప్పుతున్నది. అందులో రెండు రథాలు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి గంగాజలాన్ని పంచిపెట్టాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. రాష్ట్రంలో కురిసిన అతివృష్టివల్ల విద్యుత్-మంచినీటి కొరతలు తీరినా పంటలకు భారీనష్టం వాటిల్లింది.

సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త ఆదిత్య విక్రమ బిర్లా, ప్రముఖ స్వాతంత్ర సమర తెలంగాణా నాయకుడు దేవరకొండ గాంధీ, నటుడు రచయిత రోహిణీకుమార్, నెల్లూరులోని ప్రముఖరాజకీయ నాయకుడు పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, కన్నుమూయడం బాధాకరం! ప్రముఖ హిందీ చలనచిత్రనటి నాజ్ అస్తమించింది.

గీత్ సేథీ ప్రపంచ బిలియడ్స్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించారు. న్యూయార్క్‌లో జరిగిన కాస్పరోవ్ - విశ్వనాథన్ ఆనంద్‌ల ప్రపంచ చదరంగం విశేషాలు భారతీయులు ఆసక్తితో పరికించారు. చంద్రస్వామి అనే మాంత్రికుడు అంతర్జాతీయ ఆయుధాల దొంగముఠాలతో సంబంధం కలవాడనీ, కేంద్ర ప్రభుత్వంలో ఈయనకు విపరీతమైన పలుకుబడి వుందనీ భారతీయ పత్రికలన్నీ ముక్తకంఠంతో వ్యాసాలు వ్రాశాయి.

అమెరికా వలసచట్టంలో భారతీయులకు, విదేశీ వలసదారులకు లోగడ ఉపయోగపడే నిబంధనలు మార్చివేసే తొలగించే ఒకబిల్లును అమెరికాలోని చట్టసభ ఉపకమిటీ ఆమోదించటం ఇక్కడ ప్రముఖ వార్త అయింది. దీనివల్ల చట్టబద్ధమైన వలసలపై ముప్పై శాతం కోత విధించవచ్చునని తెలుస్తున్నది. సుప్రసిద్ధ కవి గుంటూరు శేషేంద్ర 69వ జన్మదిన సందర్భంగా వారిగ్రంథం సాహిత్య దర్శిని ఆవిష్కరింపబడింది. సభకు అక్కినేని ముఖ్య అతిథి. నేను శేషేంద్ర సాహితీ వైభవం సభకు పరిచయం చేశాను.

మార్చి - ఏప్రిల్‌లో జరిగే లోక్‌సభ ఎన్నికలతోబాటు కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నారు. అమెరికా పెద్ద ఎత్తున పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాను పునరుద్ధరించాలని అనుకోవటం ఇండియాలో తీవ్రవిమర్శలకు గురిఅయింది. ప్రధాని, ఈ నిర్ణయాన్ని విమర్శిస్తూ బహిరంగంగానే హెచ్చరించారు. ఉపగ్రహ కమ్యూనికేషన్ సిస్టంకు సహాయపడే ఇన్సాట్ 2-సి ని ప్రయోగించే నిమిత్తం ఇండియానుండి గయానాకు తరలించారు.

కెనడాలోని విన్నిపెగ్ నుండి శ్రీ దేశికాచార్యులవారు నాకు సుదీర్ఘమైన లేఖ వ్రాశారు. అందులోనుండి మీకు ఆసక్తికరమైన కొన్ని పంక్తులు మాత్రం యధాతథంగా ఉదాహరిస్తున్నాను. ఉత్తమ నవలా నిర్మాణ కర్మిష్ఠులు శివ ప్రసాద్ గారికి- నేను షికాగో తానా సభలకు వెళ్ళివచ్చాను. కవి సమ్మేళనానికి అధ్యక్షత వహించాను. శ్రీ కొంగర జగ్గయ్య, శ్రీ పులికంటి కృష్ణారెడ్డి తప్ప తక్కిన ఇరవైమంది కవులు ఉత్తర అమెరికావారే. దాదాపు ఎనిమిది వేలమంది డెలిగేట్లు వచ్చారు. సభలు రాజకీయాలతో నిమిత్తం లేకుండా చక్కగా సాగాయి.

డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు తిరిగి ఎన్.టి.ఆర్. శిబిరంలో చేరిపోయారు. నవంబరు ఒకటి ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం వైభవంగా జరిగింది. వివరాలు మళ్ళీ వ్రాస్తాను.





**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

న్యూజెర్సీ కథల పోటీలో

1,000 రూపాయిల బహుమతి పొందిన క...

# దారి

— ఎం.వి. లత

ప్రాతఃకాల ప్రకృతి మనోహరంగా వుంది.ఆకాశమంతా గులాబి వర్ణం నుండి బంగారు రంగులోకి మారుతూంది. పలుచని మంచు తెరల మేలి ముసుగు వెనక కనీ కన్పించని ప్రకృతి కాంత అందాలు ఎంత చూసినా తనివితీరదు. విరిసిన పూలపై, పచ్చికపై ముత్యాల్లా మంచు బిందువులు. ఒక్కో పువ్వూ కోస్తూంది చిన్నారి సంధ్య! నానమ్మ పూజకోసం రోజూ ఇలా పూలు కోయడం ఆ పిల్లకి ఇష్టమైన అలవాటు. అసలు నానమ్మ చేసే పూజంటేనే ఎంతో ఇష్టం. నానమ్మంటే మరీనూ...

ఆ చిన్నగదే-నానమ్మ పూజగది. ఒకవైపున్న పొడవాటి అరుగుమీద ఎందరో దేవుళ్ళు. వెంకటేశ్వరస్వామి, రాముడు, కృష్ణుడు, శివుడు, షిరిడి సాయిబాబా, పుట్టపర్తి సాయిబాబా, ఆంజనేయస్వామి, రాఘవేంద్రస్వామి, శబరిమలై అయ్యప్ప, ఏసుప్రభువు, మేరీ మాత, లక్ష్మి, సరస్వతి, పార్వతి, కనకదుర్గమ్మ, నూకాలమ్మ, సమ్మక్క, సారక్క- ఇంకా కొంత మంది పేర్లు తెలీదు. ఆ దీపాలు, అగరొత్తుల సువాసన, కర్పూర హారతి, పటిక బెల్లం ప్రసాదం అంతా మామూలే ఆ పిల్లకి. నానమ్మ ప్రార్థన మట్టుకు ఆ పిల్లకి విచిత్రంగా వుంటుంది. అచ్చం మనుష్యులతో మాట్లాడినట్లే దేవుళ్ళతో మాట్లాడుతుంది. తులసీదళాలు, మందార, గన్నేరు, గులాబీలు ఒక్కో ఫోటోకి అలంకరిస్తూ-

"నాయనా! శ్రీనివాసా, వైకుంఠవాసా నా కొడుకుని కాపాడు. శివా! భోళా శంకరా! నా బాబుని కాపాడు. నా తండ్రీ శ్రీ కృష్ణా! నీ మాయచేత నా కొడుకుని రక్షించు. ప్రభూ! ఏసు దేవా! నువ్వు ఎత్తుకున్నావే-నీ చేతుల్లో, హృదయానికి హత్తుకునివున్న గొర్రెపిల్ల! అలాగే నా చిట్టితండ్రిని పదిలంగా కాపాడు. కరుణగల తండ్రీ! సాయి బాబా-బాడీగార్డులాగా నా కొడుకుతో నేవుండి కష్టాలనుండి కాపాడు. అమ్మా శ్రీలక్ష్మి-నా బాబు నీకూ బాబేనమ్మా. అష్టయిశ్వర్యాలివ్వు తల్లీ-తండ్రీ రాఘవేంద్రాం-నా కొడుక్కి ఆయురారోగ్యాలూ, సుఖశాంతులూ ప్రసాదించు. తండ్రీ ఆంజనేయా-నీ శక్తిని నా కొడుక్కివ్వు-నీ..."



"నానమ్మా-ఇంక చాలు ఆపు. నా స్కూలుకి టైమవుతుంది. జడలు వేయాలి గదా-లే-" సంధ్య విసుగు-

"ష్" మధ్యలో ఆపకూడదు" అంటూ మరో నలుగురిని ప్రార్థించి మంగళహారతి పాడేది. లలిత లలితంగా, భక్తి పారవశ్యంతో పాడేది. "జేజికి దండం పెట్టు" అంటూ సంధ్యని ఒళ్ళో కూచోపెట్టుకుని రెండు చేతులూ జోడింపచేసి దండం పెట్టించేది. నానమ్మ ఒడి పూల పరుపులా, ఆమె రెండు చేతులూ తన చుట్టూ బలమైన కోటలా వుండేది సంధ్యకి. ఆమె కన్నులు ప్రశాంత కరుణా సరస్సులు!

అలాటి ఓ పూజ సమయాన ధణేలున గిన్నెలు విసిరేసిన శబ్దానికి నానమ్మ గజగజ వజవజ లాడిపోయింది. ఆ వృద్ధురాలి తనువంతా ప్రకంపనాలతో కంపించిపోయేది. కోడలి ప్రవర్తన రోజు రోజుకూ శృతిమించి రాక్షసంగా మారుతుంటే ఆ తల్లి కొడుకు ఇంట్లోనే పరాధీనలా ఆశ్రువులూ, చమటలూ చిందించేది.

ఒక ప్రాతఃకాలాన ఆమెను "ఓల్డ్ ఏజ్ హోమ్"కు తీసుకెళ్ళాడు కొడుకు. వధ్యశాల కెళ్ళే గొర్రెలా అనుసరించిందామె. డబ్బు చెల్లించి, సంతకాలయ్యాక ఆమెకు స్పష్టమైంది. తన పడవ విడిపోయిందని. కన్నతల్లి వ్యధకి ఆమె చిరునవ్వు కవచమైంది. అదే ఆఖరుసారి సంధ్య నానమ్మని చూడటం.

సూపర్ ఫాస్ట్‌గా కాలచక్రం దొర్లిపోతూంది. నానమ్మ చనిపోయిందని తెల్సి పిచ్చిగా ఏడ్చింది సంధ్య. నానమ్మ జ్ఞాపకాలు ఎంతో దుఃఖాన్ని కల్గజేస్తున్నాయి. ఇప్పుడు పూజ గది స్టోర్ రూమ్‌గా మారింది. జ్వరం వస్తే మందులు మింగకుండా ఇంజక్షన్స్ చేయించుకోకుండా కావాలనే చనిపోయిందట నానమ్మ. తండ్రి తల్లితో అంటూంటే వింది.

చూసే వాళ్ళు తనకేమీ లోటు లేదనుకుంటారు. తల్లీ, తండ్రీ డాక్టర్స్. కారు, మేడ బ్యాంక్ బ్యాలెన్స్‌లూ-నానమ్మ పూజల ఫలితమేమో-సంధ్య తండ్రి చూస్తుండగానే ఎదిగిపోయాడు. వంట మనిషి వడ్డిస్తూంటే ఉదయం తొమ్మిదికల్లా తిని ఎవరిదారిన వాళ్ళెళ్ళిపోతారు. వంట మనిషే వెళ్ళిపోతుంది. సాయంత్రాలలో ప్రాక్టీస్‌లకెళ్తారు. అంత ఇంటికీ బిక్కు బిక్కుమంటూ సంధ్య ఒక్కతే. విచారంగా కూచుని వుంటుంది. ఒంటరితనం భరించలేక ఓ రోజు ఫ్రెండు నడిగి తెల్లని బొచ్చు కుక్క పిల్లని తెచ్చుకుంది. ఆమె తల్లి "ఛీ! పాడు కుక్క-రోగాలు వస్తాయి. తక్షణం ఇచ్చేసి

రమ్మంది. కన్నీళ్ళతో ఇచ్చేసి వచ్చింది. ఇహ టి.వి., పుస్తకాలు ఎంతసేపనీ? స్కూల్లో కూడా వయసుకు చిన్నవాళ్ళేగానీ ఎంత స్వార్థపరులు? ఎంతటి కుటిల లౌక్యులు? ఆ క్లాస్‌మేట్స్? సంధ్య దగ్గర డబ్బులుంటేనే వస్తారు, ఐస్‌క్రీమ్ ఇప్పించవే అని. బెల్లంమీద ఈగల్లా ముసురుతారు. ఇప్పిస్తే తినేసి పోవడమే. ఒక్కతి కూడా మనసారా మాట్లాడదు. పైగా సంధ్య కోసం వచ్చే కారు చూసి ఈర్ష్య. ఏం చేస్తుంది? ఆ శూన్యాన్ని భరించలేక ఒక్కతీ ఏడ్చుకుంటుంది. ఈమధ్య కాలక్షేపం కోసం టెర్రస్ మీద కాస్త తిరగడం మొదలెట్టింది.

అదుగో అప్పుడు మొదలైంది అతడితో పరిచయం; ముఖ పరిచయమే. అచ్చం సినిమా యాక్టర్ హరీష్‌లా వుంటాడు. అస్తమానం ఆ పిల్లని చూపుల్తో వెంటాడటం, చిరునవ్వులూ, సైగలూ, కన్నుగీటటం, స్టెప్ బై స్టెప్ పుంజుకున్నాయి. ఆ **పిల్లకిదంతా** తమాషాగా వుంది. థ్రిల్లింగ్‌గా, గమ్మత్తుగా వుంది. తనకి తనే కొత్తగా వుంది. అద్దంలో చూసుకుంది. పద్నాలుగేళ్ళ అమ్మాయి ఎలా వుండాలో అలాగే వుంది. కాకపోతే నానమ్మ వున్నప్పుడు పొడవాటి జడలుండేవి. తల దువ్వ **లేక** బాబ్డ్ చేయించేసింది సంధ్య తల్లి. తన ఆశలు, **ఆలోచ**నలూ పంచుకునే వారెవ్వరూ లేరు. ఈ ఒంటరితనం పిచ్చి పిచ్చిగా వుంది. ఈ శూన్యం భరించలేనిదిగా వుంది సంధ్యకి. టి.వి. పెట్టుకుంటే అస్తమానం కౌగిలించుకోవడం, ముద్దులు పెట్టుకోవడం లేదా గుర్రాల్లా పరిగెడ్తూ పచ్చికపై దొర్లడం, యమ్ టీవీ, స్టార్ టీవీ, ఎస్ టీవీ, జీ టీవీ అన్నిట్లో ఇదే తంతు. మొదట్లో కుతూహలంగా చూసినా, రానురాను **విసుగేస్తుంది**. పైగా ఎవ్వరూ తనలాగ ఒక్కరూ వుండరు. జంటలుగానో, గుంపులుగానో హాయిగా పాడుతూ, ఆడుతూ వుంటారు. వాళ్ళని చూస్తుంటే తన ఒంటరితనం మరీ బాధిస్తుంది.

సంధ్య మమ్మీకి ఎంత సేపూ ఉద్యోగం, పేషంట్స్, ఆపరేషన్స్–డబ్బు, డబ్బు! అన్ని అవసరాలూ తీరుతున్నా, ఆప్యాయంగా చేరదీసి ఆత్మీయంగా




మాట్లాడి ముద్దాడి ఎరగదు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకోసం ఎంతో ఆరాట పడుతుంది ఆ పిల్ల హృదయం. కానీ అదేమీ పట్టించుకోదు ఆ పిల్ల తల్లి. కట్నం రేట్లు పెరిగిపోయాయి. రేపు సంధ్యకి ఎంతివ్వాల్సి వస్తుందో– అని డబ్బు సంపాదనలోనే పడిపోయింది. అత్తగారంటే పడేది కాదు. ద్వేషించేది. ఆమె లేకపోతే తనకి ఈ భర్త ఎలా వచ్చాడన్న జ్ఞానం లేదామెకి.

అసలు నానమ్మే ఇంట్లోవుంటే ఎంత బాగుండేది. ఎంత మంచి ఫ్రెండు నానమ్మ? తోడూ, నీడగా బెస్టు ఫ్రెండులా వుండేది. ఇప్పుడీ ఒంటరితనం భరించలేనిదిగా పిచ్చి పిచ్చిగా వుంది సంధ్యకి.

ఆ రోజు సెకండ్‌సాటర్‌డే. ఇంట్లోనే వుంది సంధ్య. ఇంటి ముందు కారాగింది. అందమైన స్త్రీతోపాటుగా తండ్రి దిగాడు. ఆమెను తన బెడ్‌రూమ్‌లోకి తీసికెళ్ళాడు. అప్పుడప్పుడూ అలా జరుగుతూనే వుంటుంది. ఆ రాత్రి తల్లి అరుపులూ, ఏడుపులూ వినలేం. తల్లిదండ్రుల మాస్టర్ బెడ్‌రూమ్‌లో ఫ్రిజ్, ఏసితో సహా అన్ని వసతులూ వున్నాయి. లోపల్నుంచి ఆమె నవ్వులు వినిపిస్తున్నాయి. ఒంటికి కారం రాసినట్లు చిరచిర లాడింది సంధ్య. తండ్రి ఏదో చేయరాని పనిచేసినట్టు **అర్థమౌతూంది.** ఆ గది దగ్గరకు రావద్దని తండ్రి ఆజ్ఞ. ఎవరిమీదో తెలీని కసి రగులుతూంటే– టి.వి. ఆన్‌చేసింది. క్రమంగా వెలుతురు నిండిన స్క్రీన్‌పై ఒక జంట. ఆమె మెల్లగా వెనక్కు ఒరిగింది. హీరో ఆమె మీదికి వాలాడు. ఎత్తయిన వక్షోజాల మధ్య అతని తల, వెనకనుండి వుత్సాహం వురకలెత్తేలా సంగీతం... అతడామెను గాఢంగా ముద్దుపెట్టుకుంటున్నాడు.

తండ్రి తలుపు తీస్తున్న శబ్దం. చటుక్కున టి.వి. ఆఫ్ చేసింది.

ఆమె తన తండ్రి భుజాలపై ఒరిగి నడుస్తూంది. కారులో కూచున్నారు.

మెత్తగా కదిలి, అలా–అలలా వెళ్ళిపోయిందది.

చూస్తున్న సంధ్యకి ఏదైనా చేసేయాలని కసి కల్గింది. చేతిలోని స్టీలు గ్లాసు విసిరికొట్టింది. టేబుల్ మీది పుస్తకాలు, మంచంమ్మీద దిండు, పౌడర్ డబ్బా, దువ్వెనా విసిరికొట్టింది. ఇంకేం చేయగలదు?

నెమ్మదిగా టెర్రస్ మీదకు వచ్చింది.

వర్షాకాలం ప్రారంభమవడంతో–ఆకాశమంతా ఏనుగుల గుంపుల్లా నల్లని మేఘాలు, చల్లటి గాలులు వీస్తున్నాయి. విద్యుల్లతలు తటిల్లున మెరుస్తున్నాయి. ఎంతో ఆహ్లాదంగా వుంది వాతావరణం. అదామె మనసుకు ఉపశాంతి కల్గిస్తూంది. దూరంగా నీలం రంగులోవున్న కొండలు, పక్కనే తాటి చెట్లు, అద్దం ముక్కలా మెరుస్తున్న చెరువు, నాస్తికుడు సైతం భగవంతుని అద్భుత సృష్టి అందానికి మొక్కే సమయమది. అలౌకికానందంతో అలా నడుస్తూ పిట్టగోడవైపు వెళ్ళి, కొబ్బరాకుల సందుల్లోంచి అతడి రూం వైపు చూసింది. ఎప్పట్నుంచి అతడు అలా నిలబడి నిర్నిమేషంగా ఆ పిల్లని చూస్తున్నాడో...! సంధ్య తనని చూడగానే చిరునవ్వు చిందించాడు. ఉత్త ప్యాంటుతో వున్నాడు. నగ్నంగావున్న ఛాతీ! రమ్మంటూ సైగ చేశాడు. కన్నుగీటాడు.

గుండె ఝల్లుమందా పిల్లకి. ఏదోలా వుంది. గిరుక్కున వెనుదిరిగి క్రింద కొచ్చేసింది. క్లాసు పుస్తకాలు తీసింది. అక్షరాలు అలుక్కుపోయినట్లు గజిబిజిగా వున్నాయి. పక్కన పడేసింది.

టీవీ ఆన్‌చేసింది. సముద్రపు నీళ్ళలో కెరింతలు కొడుతున్న హీరో, హీరోయిన్లు. ఛానల్ మార్చింది. ఎవరో ఆర్తిగా ప్రేమగీతం పాడుతున్నారు. వింటున్న సంధ్యకి తెలీకుండానే కన్నీళ్ళు వచ్చాయి. టీపాయ్‌మీది వీక్లీని చేతిలోకి తీసుకుంది. "టీనేజ్ ఆడపిల్లల గర్భస్రావాలు, అక్రమ సంతానం–ఇది అంతర్జాతీయ సమస్య–" ఆ వార్త చదవలేదా అమ్మాయి. ప్రక్కనేవున్న "కామసూత్ర" అడ్వర్టయిజ్‌ని చూస్తుంది తదేకంగా.

నెమ్మదిగా లేచి అద్దం ముందు నిల్చుంది "ఈ ప్రేమ ఇంత గొప్పదా?" తన ప్రతిబింబాన్ని అడిగింది. తన గదిలో కెళ్ళి ఏరి ఏరి మంచి డ్రస్ ధరించింది. చక్కగా పౌడర్, కాటుకా దిద్దుకుంది. తల్లివాడే సెంటు 'స్ప్రే' చేసుకుంది.

అద్దంలో అటూ ఇటూ తిరిగి చూసుకుంది. ఆ చల్లని వాతావరణంలో వేడి వేడి కాఫీ త్రాగాలన్పించింది. ఫ్రిజ్‌లో పాలు తీసి స్టౌమీద పెట్టింది. కూనిరాగం తీస్తూ ముఖద్వారం వైపు వచ్చింది. గాలికి తల లూపుతున్న గులాబీలు కన్పించాయి పెరట్లో. ఓ గులాబీ తుంచి పెట్టుకోవాలన్పించింది. గులాబీని తుంచి అలఓకగా తలలో తురుముకుంటూ అతడి గదివైపు చూసింది. ఆమె అలంకరణని ప్రశంసగా చూస్తూ చిలిపిగా నవ్వాడు. రమ్మన్నట్లుగా రెండు చేతులూ సాచాడు. ఆ పిల్ల తన్ను తాను మర్చిపోయింది. ఈ ఒంటరితనం నుండి, శూన్యం నుండి–పారిపో, వెళ్ళు అని ఎవరో హిప్నటైజ్ చేసినట్లు ఆ పిల్ల అతడి వైపుగా అడుగువేసింది.

'ఆగు'! అన్నట్లుగా తొలి చినుకు ఆమె నెత్తిన పడింది.

"నిన్నే! ఆగు!" అన్నట్లుగా గాలి విసురుగా వీచింది.

ఆ పిల్ల గడప దాటింది. అతడి చేతుల్లోకి చేరింది. మలి సంధ్యని మబ్బులు మింగేశాయి.

వంట గదిలో పాలు పొంగిపోయాయి!

పై నుండి చూస్తున్న నానమ్మ గుండె బద్దలైనట్లు హఠాత్తుగా పెరిగింది వర్షం.

శ్రీ బాపు గారు తానా ప్రమేయంగా ప్రత్యేక, నూతన వ్యంగ్యచిత్రాలు




* పాపులర్ మిస్‌కన్సెప్షన్ విరుద్ధంగా అరబ్బులు
టెలుగే మాట్లాడుతారు. ఎటొచ్చీ చివర 'హై' చేరుస్తారు



YOUTH FORUM **TELUGU JYOTI'S 20 QUESTIONS OF THE MONTH** TH EDITION

Topic: **Space** - *Bharati Kalasapudi,* New Hyde Park, NY

( Every month 20 questions are being presented here. Answers could be found elsewhere in the magazine. readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated)

1.What is universe made of ?
2. What is a galaxy made of ?
3. What is name of galaxy ?
4. How many stars are there in our galaxy ?
5. How big area is our galaxy?
6. When was the first liquid fuel rocket launched and Where ?
7. Who is the first human in space?
8. Which is first reusable space craft and when was it launched?
9. What was name of the first artificial satellite when did it leave earth?
10.How is distance in space measured?
11. What is a light year?
12. How much time does it take light to travel from sun to earth?
13. Who invented telescope and when?
14. Who is the father of astronautics?
15. Who invented gun powder?
16. Who discovered planets travel around sun?
17. When was the first communication satellite launched?
18. Who is the first female travelled tin space?
19. What is an Asteroid?
20. What is a comet?

( Answers 34 )



# ఏ రాయయినా ఒకటే

శశి, Fairlawn, NJ

"హలో, హలో మంజూ నేను శశిని మాట్లాడుతున్నాను. ఏమిటి ఎలా ఉన్నావు?"

"ఆ శశీ నువ్వా! ఏంటి సంగతులు ఈరోజు ఆఫా?"

" ఆ ఆఫే పేరుకి. ప్రొద్దుటినుండి ఈ హౌస్ క్లీనింగ్‌తో చస్తున్నాను. అందుకే పనికి బ్రేక్ యిచ్చినట్లు వుంటుంది. కాస్త రిలాక్స్ అయినట్లుంటుందని నిన్ను కాల్ చేస్తున్నాను."

" సరేలే రోలువచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నట్టుంది. నేను కూడా ప్రస్తుతానికి అదే పనిలో ఉన్నాను. మామెయిడ్ ఈ వారంకూడ రాలేనని ఫోను చేసింది. ఇదిగో యిక గ్రీజు పట్టిన స్టవ్, డస్టు పట్టిన ఫర్నిచరు చూడలేక క్లీనింగు మొదలు పెట్టాను. ఏమిటోనబ్బా యింతకుముందు చేసిన పనులే అయినా ఒకసారి అలవాటు తప్పిన తరువాత ఈపనులు చేయాలంటే ఏడుపు వచ్చినట్లుంది. నిజంగా ఆ బాత్‌రూమ్స్ అవీ యింతకుముందు ఎలా క్లీన్ చేసేవాళ్ళమా అనిపిస్తుంది. అది సరేకాని నీకేమిటి యింకా మెయిడ్ దొరకలేదా? అసలే లంకంత కొంప కట్టావు తల్లీ" (అది సానుభూతో, ఎత్తిపొడుపో అర్థం కాలేదు శశికి ) . దానికితోడు జాబ్ ఒకటి.

"లేదు మంజూ, ఎవరూ దొరకలేదు యింకా. ఇంతదూరం రావటానికి ఎవరూ ఒప్పుకోవటంలేదు. కొన్ని ఏజన్సీలకు కూడా కాల్‌చేసి చూసాను. వాళ్ళు విపరీతంగా అడుగుతున్నారు. దానికితోడు ట్రాన్స్‌పోర్టేషన్‌కి కూడా పే చేయాలంట. ఇదంతా చూచి విసుగు వచ్చి, నేనెలాగూ ఇండియా వెళ్తున్నాను కదా అక్కడినుండి ఎవరినైనా తీసుకు వద్దామనుకుంటున్నాను. అలా అయితే ఒక రెండు మూడేళ్ళు హాయిగా ఏ చింతా లేకుండా వుండొచ్చు."

" చాల్లే. శశీ ఇండియానుండి మనుషుల్ని తెచ్చుకోవటం అంత తేలిక అనుకుంటున్నావా? అంటే ఇమిగ్రేషను గురించి కాదు నేననేది. వాళ్ళను హేండిల్ చేయటం చాలా కష్టం. అక్కడినుండి మనిషిని తెచ్చినవాళ్ళకి వాళ్ళ కష్టాలు వాళ్ళకున్నాయి. మన ఫ్రెండ్స్‌లోనే కొందరికి చాలా బేడ్ ఎక్స్‌పీరియన్సస్ అయ్యాయి. ఇళ్ళకు వచ్చిన గెస్ట్‌స్ అందరూ ఒక్కలా ఉండరు కదా, ఫోన్ నంబర్స్ తీసుకొని వాళ్ళతో కబుర్లువేసి యిక్కడ కబుర్లు అక్కడ చేరేయటం లేదా, యింత డబ్బు ఖర్చుచేసి శ్రమపడి ఒకరు తీసుకువస్తే, యింకా ఎవ్వరైనా కొంచెం ఎక్కువ డబ్బు యిస్తామంటే అక్కడకు వెళ్ళిపోవడం, యింకా ఘోరం ఏమిటంటే కొన్ని సందర్భాల్లో చెప్పుడు మాటలువిని సోషల్‌సర్వీసు వాళ్ళను కాల్‌చేసి మినిమంవేజ్ కంటే తక్కువ పే చేస్తున్నారని రిపోర్టు చేసిన వాళ్ళు కూడా వున్నారట. మేము ఎయిర్‌ఫేర్స్ పేచేసి, ఇంత ఖర్చుపెట్టి తెచ్చాము అని డిఫెండు చేసుకొని ఆ గొడవనుండి తప్పించుకున్నా ఏదో లీగల్ గొడవల్లో పడ్డవాళ్ళు కూడా వున్నారు. అయినా నీకు గుర్తులేదూ భారతివాళ్ళ సంగతి ఏమయిందో? ఇంట్లోనే అత్త ఆడపడుచులకు, భర్తకు మధ్య గొడవలు పెట్టేసింది ఆ తీసుకువచ్చిన అమ్మాయి. ఆఖరికి బలవంతంగా ఇండియా పంపవలసి వచ్చింది. అక్కడికి వెళ్ళిన తరువాత కూడ ఊళ్ళో వాళ్ళతో, బంధువులతో ఇక్కడ భార్యాభర్తలు గొడవలు పడుతున్నట్లు ప్రచారం చేసిందట. సొమ్ముపోయే, శని పట్టే అంటే అదే. ఎందుకయినా మంచిది....." అని యింకా ఏదో అంటూండగా యింకో ఫోన్ రింగ్ అవటం వినిపించింది.

" ఉండు నాకు ఇంకో కాల్ వస్తున్నట్లుంది. సరే! మనం రేపు మాట్లాడుకుందాం" అని ఫోను పెట్టేసింది.

ఫోను పెట్టేసిన శశికి తల ఇంకా బరువెక్కినట్లయింది మంజుమాటలతో. వేడిగా కాఫీ పెట్టుకొని వచ్చి డెన్‌లో కూర్చుంది. విండోలో నుండి దూరంగా కనిపిస్తున్న రోడ్డును, చెట్లను చూస్తూ అనుకుంది ఏమిటో పాష్ సబ్ డివిషను అని ఊరికి దూరంగా యిక్కడ కట్టించారు యిల్లు. తమతోటి వాళ్ళందరూ పెద్దపెద్ద యిళ్ళలోకి మారిపోతున్నారని ప్రెస్టేజి ఇష్యూగా తీసుకొని తనే పోరుపెట్టి కష్టమే అయినా రెండు ఎకరాల స్థలంలో పెద్దయిల్లు కట్టించారు. అప్పటికే వివేక్ చెబుతూనే వున్నాడు వాళ్ళలో కొంత మంది హౌస్‌వైవ్స్, ఒకరిద్దరికి యింటిలో పెద్ద ఫేమిలీస్ ఉన్నవాళ్లు, మనిద్దరం ప్రొఫెషనల్స్‌మి మనకి యింత యిల్లు మెయిన్‌టెయిన్ చేయటం కష్టమని. అయినా తను పెద్దగా పట్టించుకోలేదు అప్పుడు. తీరా దిగిన తరువాత కాని తెలియలేదు లోతు. హై టాక్స్ బ్రాకెట్స్‌తో ఐ.ఆర్.ఎస్.కు టేక్సస్ పోగా మిగిలిన డబ్బులు పెరిగిన మార్టగేజి, యింటికి ఎక్విప్ చేయటం, స్ప్రింకలర్స్, లాండ్ స్కేపింగ్, లాన్ మెయిన్‌టెనెన్స్ – ఇలాంటి ఖర్చులతో

" సాయిబు సంపాదన బూబమ్మ కుట్టుపోగులకు సరి" అన్నట్లుంది. దానికి తోడు చుట్టుప్రక్కల అంతా వెల్ సెటిల్డ్ అవటం వలన దగ్గరలో ఎవరూ దొరకడం లేదు. ఇక దూరంనుండి వచ్చేవాళ్ళు ట్రాన్స్‌పోర్టేషనుకనీ, అదనీ, ఇదనీ విపరీతంగా అడుగుతున్నారు మీకు వేరే గత్యంతరం లేదన్నట్లు.

ఆలోచిస్తుంటే బుర్ర యింకా వేడెక్కసాగింది. ఇంతలో " హాయ్ డియర్ ఎలా ఉన్నావు " అంటూ లోపలికి వచ్చాడు వివేక్ ఎప్పటిలా హుషారుగా.

" ఆ ఎలా ఉంటాను? నాకు శెలవు రోజయినా తీరిక ఉంటేగా? ప్రొద్దుటినుండి క్లీనింగుతోనే సరిపోయింది" అంటూ రుసరుసలాడింది. ఓహో క్లీనింగు మొదలుపెట్టావా? అన్నాడు. క్లీనింగు చేస్తుందో లేక కావాలని ఇంటిమధ్య పడేసిందో తెలియనట్లున్న వ్యాక్యూమ్ క్లీనర్, టిష్యూ రోలు, గ్లాస్‌ప్లస్ చూస్తూ. " అబ్బే లేదు డాన్సు ప్రాక్టీసు చేస్తున్నాను. " ఖయ్యిమంది. సరేలే అయితే నేను ఇంతలో స్నానం చేసి వస్తాను అని వెళ్ళిపోయాడు.

స్నానంచేసి పిల్లలిద్దర్ని చూచుకొని వచ్చేవరకూ ఇంకా అలానే కూర్చుంది శశి. ముఖంలో అలసట స్పష్టంగా కనిపిస్తూంది.

"ఇంకా అలాగే ఉన్నావా? అయినా డే ఆఫ వచ్చినపుడు కొద్ది సేపయినా రిలాక్సు అవకుండా ఎందుకు ప్రొద్దుటినుండి శ్రమ పడతావు? "

క్రింద పడివున్న వస్తువులు సర్దుతూ అన్నాడు.

"అ మీకేం అలాగే అంటారు. మిమ్మల్నెవరూ ఏమి అనరుగా, నన్నేఅంటారు ఆ శశి చూడు ఇల్లు ఎలా వుంచుతుందో, యిల్లు ఉండగానే సరికాదు అని. మీకైతే ఏదీ పట్టదు. నాకేగా బాధంతా."

" సరేలే ఎలాగూ ఇండియా వెళ్ళినపుడు చూస్తానన్నావుగా. చూచుకురా " అన్నాడు వ్యాక్యూమ్ క్లీనర్ ఆన్‌చేస్తూ.

..........

" హలో శశీ ఎలా అయింది నీ ట్రావెల్? అమ్మ వాళ్ళు ఎలా ఉన్నారు? బాగా షాపింక్ చేసావా? పనిమనిషి దొరికిందా?" ప్రశ్నలవర్షం కురిపించింది మంజు ఫోనులో.

" ట్రావెల్ బాగానే అయింది. అమ్మ, నాన్నగారు బాగున్నారు. అమ్మ నీకు

స్పెషల్‌గా గోంగూర పచ్చడి యిచ్చింది. అంతా బాగానేవుంది కాని పనిమనిషిదే ఒక ప్రహసనంగా చెప్పుకోవాలి. ఇండియాలో పనిమనుషులు మారిపోయారు. మార్నింగు రెండుసార్లు కాఫీ ఇవ్వాలనీ, కలర్ టి.వి. ఉంటేనే పనికి వస్తారనీ, జోకులు చెప్పి నవ్వుకునే వాళ్ళము కదా. ఇప్పుడు మనల గురించి వాళ్ళు నవ్వుకునే పరిస్థితి వచ్చింది. అక్కడిమనుషులకు యిప్పుడు డిమాండ్ పెరిగిపోయింది. మనమే చేయముకాని వారానికి, రెండు వారాలకు ఒకసారి ఇండియా ఫోను చేస్తుందట ఒకామె. మీకయితే సంసారం అక్కడే వుంటారు కాబట్టి బెంగవుండదు. మా కుటుంబం ఎలా ఉందోనని మాకు బెంగవుండదా? అని అడిగింది. వాళ్ళకు నచ్చకపోయినా, బెంగ పట్టినా ఆరునెలల్లో తిరిగి వెళ్ళిపోతారట. మనంతటమనం మూడేళ్ళవరకూ పొమ్మనకూడదట, నచ్చినా, నచ్చకపోయినా. ఎయిర్‌ఫేర్స్, జీతంకాక వెళ్ళిపోయేటప్పుడు ఒక గోల్డుకాయిను, పదిచీరలు కొనివ్వాలట. ఇండాయా వెళ్ళిన తరువాత పంచిపెట్టటానికి. మాకు తెలిసిన అమ్మగార్లు ఒకరిద్దరు ఉన్నారు అక్కడ సంవత్సరానికి ఒకసారి రెండువారాలు పంపించండి అంది యింకొకామె. అన్ని ప్రొఫెషన్సులాగానే ఫారన్ రిటర్న్‌డ్ పనిమనుషులకు కూడా డిమాండ్సు ఎక్కువ. ఎందుకంటే ఆల్‌రెడీ వాళ్ళకు కొంచెం అన్నీ తెలిసివుంటాయి కాబట్టి. "

చెప్పినంతసేపూ మంజు పక పకా నవ్వుతూనేవుంది.

" నీకేంతల్లీ నవ్వుతావు. వాళ్ళ గొంతెమ్మ కోరికలకి నాతల తిరిగిపోయింది. తల్లీ మీ కోరికలు తీర్చి, మీరు అడిగిన జీతాలు యిస్తే, అక్కడే ఎవరో ఒకరు దొరకకపోరు. లేదా ఏ టౌన్‌హౌస్‌కో మూవ్ అయిపోతాను "అని ఛక్కా వచ్చేసాను. సరే వివేక్ వచ్చినట్లున్నాడు. మళ్ళీ మాట్లాడుకుందాం అని ఫోను హేంగ్ చేసింది శశి, ఏ రాయయినా ఒకటే పళ్ళూడగొట్టుకునే దానికి అనుకుంటూ..........


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



**CALL INDIA FOR 59¢ / MIN**

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5 Processing fee = 170 Minutes to India)

No Activation Fees
No Added Surcharge
No Switching Present Carrier
No Monthly Fees
No Fine Print
No Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE



Full Color • High Quality • Budget Based



**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*



**ACCU-PRINTS, Inc.**

(609) 627-2228

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# మెఱుపులు - మనము, తెలుగు - 2

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఇది ఈ శీర్షికక్రింద నేను వ్రాసిన వ్యాసంలో రెండవభాగం. ( ఇప్పటికి దీనితో సరి.) మొదటిభాగం చదవనివారికి అందఱి తాత్పర్యం రెండు ముక్కలలో చెబుతాను. తెలుగుతో సంపర్కం అనేకవిధాల, ఇక్కడ ఉన్న తెలుగు పిల్లలకు (పెద్దలవుతున్న పిల్లలకు ), అవసరం అది వలసినంతగా ప్రస్తుతంలేదు.

ఈ పరిస్థితిని ఎలా పరిష్కరించవలెనా అన్న సమస్యమీద నాకు తోచిన ఊహలు మీ ముందు ఉంచుతాను. పరిస్థితిని విపులీకరించటం - మొదటి భాగంలోని పని-తేలిక. కాని అది పరిష్కరించే ఉపాయాలను సూచించటం కష్టం. వివిధ మార్గాలకు ావు ఉన్నది. అవి సహృదయతతో పెద్దలు పరిశీలిస్తారని నా ఆశ.

ఒకతటి - మాటాడ, చదువగల్గి వ్రాయటం మాత్రం రానివారి సమస్య అన్నిటిలోను సులభమైనది. (చదవటం వచ్చి, వ్రాయటం రాకపోవటమేమిటని యీ వ్యత్యాసం అంత చులకనగా కొట్టివేయకండి. ) వారికి వ్రాత నేర్పాలి. ఎవరి యింటిలోనైనా, వారానికొకరియిల్లు చొప్పున, నలుగురైదుగురైనా సరే - పదిపన్నెండు అయితే యింకా మంచిది - పిల్లలను చేర్చి, వ్రాయటం పుష్కలంగా వచ్చిన పెద్దలు - ముఖ్యంగాస్త్రీలు - వారికి వ్రాతనేర్పాలి. ఈ బోధనవిధానం ఎలా ఉంటే అత్యుత్తమయిన ఫలితాలు అతిత్వరితంగా వస్తాయో వారు నిర్ణయించుకోవచ్చును.

రెండు - మాటాడటమే వచ్చి, చదవటంకూడ రాని వారికి పైలాగానే రెండు నేర్పరితనాలు - అనగా, చదవటం, వ్రాయటం - వచ్చేలాగా చేయాలి. తగిన పెద్ద అక్షరాల, చిన్న పుస్తకాలు - తేలిక మాటలతో ఉన్నవి ఉపయోగించాలి. ఇవి ఇండియాలో లేకపోలేదు. లేవు అనుకుంటే మనం తయారు చేయవచ్చు, తక్కువవ్యయంతో.

మూడు - మాట్లాడటంకూడ రానివారికి ముందు ఆ నేర్పు కూర్చటం మంచిది. (అన్నీ ఒక్కసారే మొదలుపెడితే, ఇదేదో ఖగోళశాస్త్రం కన్న క్లిష్టమన్న భయం పిల్లలలో కలుగ వచ్చును.) ఇది ప్రధానంగా ఎవరి యిళ్ళలో వారు చేయడం అన్ని విధాల ఉత్తమం. దైనిక కార్యకలాపంలో తల్లితండ్రులు-ముందుగా-తమలోతాము పిల్లలు వినేట్లుగా తెలుగులో మాట్లాడటం మంచిది. ఆ వరుసలోనే పిల్లలతో నెమ్మదిగా తెలుగులో మాటాడి, వారిచేత నట్టుకుంటూనైనా మెల్లగా తెలుగులో సమాధానాలు రాబట్ట ప్రయత్నించాలి. ఇదేదో పగటివేషంలాగా ఉన్నదే అని అనుకున్నవారు, తరువాతి సోపానంమీద అడుగు వెయ్యలేరు. పిల్లలకు కూడ "ఇదేం ఉప్పెనరా" అన్న భావం రాకుండా చూడాలి. మొదటి అడుగులు చిత్రంగాను, క్రొత్తగాను - కొందఱికి ఏదో ప్రాతరకంగాను - ఉంటాయి. కాని కొద్ది వారాలలోనే మెఱుగు కనిపిస్తుంది. తెలియని విద్యలు, క్రొత్తక్రొత్త కంప్యూటర్ భాషలు గడించిన మన పెద్దలకు ఈ సత్యం విదితమేననుకుంటాను.

మఱొకమాట. చాల కుటుంబాలకు "దగ్గఱి" స్నేహకుటుంబాలు ఉంటాయిగదా. పిల్లలకు ఆపేక్షగల "ఆంటీలు", " అంకుల్సు " ఉన్నారు గదా. వీరందఱు కలిసికొన్నప్పుడు కొంతసేపు కొంత దీక్షతో పైన పేర్కొన్న "వ్యాయామం" చేస్తే పిల్లలకు ఇంకా గురిగా ఉంటుంది. మన తలితండ్రులే కాదు, మన ఆంటీలు, అంకుల్సు కూడా ఈ క్రొత్త ఆట మనమీద ప్రయోగిస్తున్నారే, ఇందులో ఏదో మంచి ఉండక పోదు అన్న భావం క్రమంగా వారికి కలుగుతుంది. పిల్లలు క్రొత్తది, వింతది అయిన పాఠ్య వస్తువుకు మొదట ఎంతగా బెదురుతారో, క్రమంగా అది అంత సులభంగా క్షుణ్ణంగా నేర్చుకుంటారు. విద్యాభ్యసన వృత్తిలో ఉన్న అందఱకు-ముఖ్యంగా అలాంటి మన స్త్రీరత్నాలకు - ఇది బాగా అర్థమవుతుంది.

ఈ విధంగా వారికి తెలుగు నూరిపోయటం మొదలుపెడితే, అసలు కావలసిన ఇంగ్లీషుకు దీనికి ఎదురుబొదురై పిల్లల మనస్సులో తికమకలు చెలరేగుతాయి అని కొందఱు అనవచ్చును. ఇది ఎంతవఱకు నిజమో భాషా శాస్త్రవేత్తలు బాగా నిరూపించగలరు. ఇదే కనుక కొంతగానైనా నిజమైతే, నా సూచనయిది. ఆరుఏడు సంవత్సరాలకు ఇంగ్లీషు పునాదులు బాగా పడతాయిగదా. పైన చెప్పినవన్నీ అప్పుడు మొదలు పెట్టవచ్చును. నిజానికి చాల పసిపిల్లల వయస్సులోనే యింటిలో తెలుగు అలవాటు అవటం మంచిది. దానివల్ల ఇంగ్లీషు నేర్చుకొనటానికి ఆటంకం ఉండదు అనుకుంటాను. మనమందఱం ఇండియాలో ఇంగ్లీషు బాగా చదువుకోలేదా? ఇండియాలో రెండు, మూడు భాషలు నేర్చుకుంటున్నారే.

ఈ నిర్మాణాత్మకమైన కార్యకలాపం జయప్రదంగా సాగవలెనంటే తలితండ్రుల బాధ్యత అవసరం. వారికే యిష్టం లేకపోతే, మనం చేసేదిలేదు. తెలుగు తరగతులకు పిల్లలను తీసికొని వెళ్ళటం చాల దూరంతో కూడిన " డ్రైవ్" అని అనవచ్చును. నిజమే. కాని " సేల్సు" కోసం చేసే " డ్రైవ్ " తో పోల్చిచూడండి. అది నిత్యజీవనానికి అవసరం అని ఎదురు చెప్పవచ్చును. నిజమే. ఇది భావి జీవిత సంస్కృతికి, ఆనందానికి ఇప్పటి పిల్లలకు ఎంతో అవసరం - వారికి తెలియదు, మనం గమనించాలి.

పదిహేను ఇరవై సంవత్సాలలో తెలుగు కళాసమితి, తానా వంటి సంస్థలకు అర్థం ఉండదు. ఎందుకంటే యేసాంస్కృతికబంధం ఒకవర్గాన్ని దగ్గఱకు తీసుకు వస్తున్నదో అది లోపిస్తుంది కనుక. కవి సమ్మేళనాల మాట దేవుడెఱుగు, సినిమాపాటల కార్యక్రమాలు కూడ అర్థహీనమవుతాయి. సినిమా డాన్సుచిత్రణలో మాటలసలే అర్థం కావు కాబట్టి అంగ నర్తనం ఇంకా బహిరంగంగా ఉంటే గాని రక్తికట్టదు.

తెలువారికి ఒకవర్గంగా వ్యక్తిత్వం ఉండవలెను, అది ప్రసాదించేది తెలుగు అన్న విశ్వాసం ఉన్నవారు ఈ వ్యాసం ఒకటి రెండుసార్లు చదివి ముందు అడుగులకు ప్రయత్నాలు చేయవలెనని నా కోరిక. నేను తెలుగుకు వకాల్తీ పుచ్చుకొని యీ వ్యాసం వ్రాశాననుకొనవద్దు. మనకు తెలుగు రాకపోతే నష్టం మనదే మన పిల్లలదే , తెలుగుదికాదు.

ముగింపులో ఒక ప్రాతకథ. ఒక తూలుతూ సోలుతూ ఉన్న ముసలివాడు తాడిచెట్లు, మామిడిచెట్లకై విత్తులు నాటుతున్నాడు ఎంతో శ్రమపడి. చిన్ని మనుమడు చూసి, తాతా, ఈ పళ్ళు ఎన్నాళ్ళకు వస్తాయి అన్నాడట. ముసలివాడు - సుమారు 20-30 ఏళ్ళ తరువాత అన్నాడట. అయితే నీ కెందుకు తాతా ఈ బాధ అన్నాడట మనుమడు. తాత, సమాధానంగా, వాడిని వేడిగా కౌగిలించుకున్నాడు. ఆ కౌగిలిలో మనుమడి భావి కుదించుకు దాగింది..........

న్యూజెర్సీ కథల పోటీలో రూ.1000ల బహుమతి పొందిన కథ



# విలోమం

– చిలుకూరి దేవపుత్ర

ఈ ఆదివారమే కాదు, ఏ ఆదివారమూ నాకు సెలవు దినంగా అనిపించదు. ఆఫీసు పని తప్పినా, వంటపని తప్పదు కదా...

"రాధా! టీ త్వరగా! మా వాళ్ళు వెళ్ళిపోవాలని ఆత్ర పడుతున్నారు" అంటూ నన్నుద్దేశించి జీవన్ బయటి గదిలోంచి కేక!

"ఆ వస్తున్నా!" అంటూ బదులు కేకవేశాను.

అయిదు నిమిషాల్లో అందరికీ టీలు అందించాను. జీవన్ అక్కడ కూచుని వున్న నలుగుర్నీ ఓసారి పరకాయించి చూసి – నల్లగా, సన్నగా వున్నాయన్నుద్దేశించి 'చూడు మిస్టర్ జయరాజ్ – మా మిసెస్ రాధ' 'ఇర్రిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో టైపిస్టు' అనేసి నవ్వుతూ నా వైపు చూస్తూ 'హి ఈజ్ జయరాజ్ – మా కొలీగ్ – కొత్తగా మొన్ననే మా ఆఫీసుకు ట్రాన్స్‌ఫరయి వచ్చాడు" పరిచయం చేశాడు. ఇద్దరం పరస్పరం నమస్కారాలు చేసుకున్నాం. జీవన్ పక్కనే వున్న కుర్చీలో కూచున్నాను.

"మిస్టర్ జయరాజ్! మీకు తెలీదనుకుంటా మాది ఇంటర్‌కేస్ట్ మారేజి. వర్ణాంతర వివాహం! నా కులం మీకు తెలుసుకదా... ఇంక ఈమె కులం మీ కులమే ఎస్సీ... ఈ రకంగా మీకూ, నాకూ పరోక్ష బంధుత్వం వుందన్నమాట!" అంటూ నవ్వుతున్నాడు జీవన్. జయరాజు ఇబ్బందిగాను, తక్కిన ముగ్గురూ అమితానందంగానూ నవ్వుతున్నారు.

అక్కడే ఎందుకు కూచున్నానా అని సిగ్గుపడుతున్నాను నేను. ఇప్పుడు ఇక్కణ్ణుంచి వెళ్ళి పోవడమెట్లా? జీవన్ ఎప్పుడూ ఇంతే – సమయం సందర్భం వుండదు సందుదొరికితే చాలు, తను వర్ణాంతర వివాహం చేసుకున్నట్టు చెప్పకుపోవడమే.

"జయరాజు అంత లక్కీ ఫెలో ఎవరూ వుండరు రాధా! మూడేండ్ల కిందట జూనియర్ అసిస్టెంట్‌గా మా డిపార్ట్‌మెంట్‌లో చేరాడా! అప్పుడే సీనియర్ అసిస్టెంట్ అయ్యాడు. రేపో ఎల్లుండో డిప్యూటీ తాహసిల్దారవుతాడు" అంటూ జీవన్ చెబుతోంటే జయరాజు తల వంచుకుని టీ తాగుతూ వున్నాడు. జీవన్ అక్కడితో చెప్పడం ఆపలేదు. "ఇట్లా ఎస్సీలకి గవర్నమెంట్ మంచి చేయూత నిస్తూ వుండటం మనమంతా నిజంగా గర్వించతగ్గ విషయం... ఏమంటారు శేషయ్యా!" అంటూ సోడా బుడ్డీ అద్దాల మనిషిని అడిగాడు జీవన్. 'నిజం మీరు చెప్పింది' అన్న అర్థం వచ్చేలా తల ఆడిస్తూ నవ్వాడు శేషయ్య.

"అసలు అంబేద్కర్ మన దేశంలో పుట్టడం ఈ దళితులకి గొప్ప మలుపు తెలుసా! రిజర్వేషన్లు అణగారిన కులాలకి వుండాలని ఆయన రాజ్యాంగంలో పొందుపరచడం దళితుల అదృష్టమే. మనం ఈ విషయంలో ఆనందించాలి" అన్నాడు శ్రీనివాసరావు.

'అవును మరి, తరతరాలుగా అణగారిన వాళ్ళకి ఎక్కడినించి వస్తాయండీ అద్భుతమైన తెలివితేటలు! వాళ్ళ జీన్స్‌లో తక్కువతనం, తక్కువ భావన గూడుకట్టుకుని వుంటాయి కదా!" అన్నాడు మోహన్.

వీళ్ళల్లో ఒక్క జయరాజు తప్ప తక్కిన ముగ్గురూ ఏదో ఒక సెలవు దినాన ఇక్కడే జీవన్‌తో చదరంగమో, పేకో ఆడుతుంటారు. అందువల్ల వాళ్ళ మాటల్ని నమ్మలేక పోతున్నాను.

వంటింట్లో పాత్రలు దొర్లుతున్న శబ్దాలు... ఉరుకుల పరుగుల మీద వంటింట్లోకి వెళ్ళాను. 'రోహిత్' గాడు నీళ్ళగ్లాసుతో కనిపించాడు. 'ఏరా!' అన్నాను 'ఏం జరిగింది?' అనబోయి... 'నీళ్ళమ్మా!' గ్లాసుకోసం చూస్తూ. వాడికి ఆరేళ్ళు నిండుతున్నా మొహంలో రెండు మూడేళ్ళ పిల్లల్లో వున్న అమాయకత్వమే కనిపిస్తుంది నాకెప్పుడూ. వాడిని ఇంగ్లీషు కాన్వెంటులో వేసి ఎల్‌కేజి, యూకేజిలు చదివించాలని జీవన్ చాలా ప్రయత్నించాడు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే వుండాలనీ, ఆరేళ్ళ వరకూ స్కూలుకు పంపకూడదనీ తెలుగు బళ్ళోనే చదివించాలని నేను జీవన్‌తో పెద్దపోరాటమే చెయ్యాల్సి వచ్చింది. ఆ పోరాట ఫలితమే వాడు నెల క్రిందట తెలుగు బళ్ళో చేరడం. ఈ మధ్యనే జీవనే చేర్పించి వచ్చాడు. రోహిత్‌గాడు నీళ్ళు తాగేసి ఆడుకోడానికి వెళ్ళిపోయాడు.

బయటగదిలో జీవనూ, అతనికొలీగ్సూ దళితుల మీద చర్చలు సాగిస్తూ వున్నారు. వాళ్ళలో జయరాజు లేకుంటే ఆ చర్చాగోష్ఠి ఎంత తలకిందులుగా వుండేదో నాకు తెలుసు.

నాకు ఒక్కోసారి మనుషుల మీద నమ్మకం సడలడానికి ఒకే ఒక్క కారణం జీవన్! జీవన్, నేనూ జీవిత

భాగస్వాములం కాకముందు ఇద్దరం ఒకే తరగతి వాళ్ళం – బి.ఎ.లో. అప్పట్లో అభ్యుదయ భావాలున్న విద్యార్థుల్లో జీవన్ మొదటివాడు. విద్యార్థి యూనియన్ లీడరుగా వుండేవాడు. కాలేజీ ఫంక్షన్స్‌లో ఎప్పుడూ నేను పాటలు పాడేదాన్ని. నా పాటలంటే జీవన్‌కి పిచ్చి! మా ఇంటికొచ్చి నా పాటల్ని టేపుచేసుకుని వెళ్ళేవాడు. మా అమ్మానాన్నలకు కూడా జీవన్ అంటే గౌరవమే. "మీ పాటల్లో లత గొంతులోని సౌకుమార్యత, సుశీల గొంతులోని తియ్యదనం వుందని మెచ్చుకొనేవాడు జీవన్. ఆ మాటలు వింటున్నప్పుడు ఎంత పొంగి పోయేదాన్నో చెప్పలేను.

అట్లా మా ఇద్దరికీ ఒకరిపై ఒకరికి అభిమానం పుట్టుకొచ్చింది. కట్నాలని తీసుకునే యువకుల్ని సంతలోని జంతువులంటూ విమర్శించేవాడు జీవన్. 'అంటరానితనం' జాతికి మచ్చ, దాన్ని అసహ్యమైన పదంగా చెప్పకోవాలి అని ఆవేశంగా అనేవాడు ఎప్పుడూ. అప్పటికే నేను దళితురాలినని జీవన్‌కి తెలుసు. బి.ఎ. కొత్తగా చేరిన రోజుల్లో సరదాగా 'క్లరికల్ కేడర్ గ్రూప్ ఫోర్' పరీక్షలురాసి వుండడంతో 'ఎస్సీ' రిజర్వేషను కోటా కింద వాకు ఇరిగేషన్ డిపార్టుమెంటులో టైపిస్టుగా ఉద్యోగం వచ్చింది. దాంతో బి.ఎ. పూర్తి చేయకుండానే ఉద్యోగంలో చేరిపోయాను. తొలిసారిగా వా జీవితంలో తొలి మలుపు అది. జీవన్ ఒకటే పొంగి పోయాడు ఆ రోజు. ఆ తరువాత ఒక వారానికి అనుకుంటా ఒక సాయంత్రం ఆఫీసు వదిలే సమయానికి బయటే కాచుకునివున్నాడు జీవన్.

"ఆఫీసు వాళ్ళేమయినా అనుకోరూ మువ్విట్లా... " అన్నాను తగ్గుస్వరంతో...

మారు మాట్లాడకుండా దగ్గర్లోనే వున్న హోటల్లోకి తీసుకు పోయాడు. ఒక మూలలో వున్న టేబుల్ ముందు కూచున్నాం. సర్వరు తెచ్చిన కాఫీ తాగుతున్నాం. వున్నట్టుండి అన్నాడు జీవన్ "వేన్నిన్ను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అని. ఆ మాటతో కొన్ని క్షణాలు అవాక్కయి పోయాను. ప్రేమ ప్రస్తావన లేకనే పెళ్ళి ప్రస్తావన! నేను వింటున్నది కలో, నిజమో

'తెలుగు కళాసమితి' (న్యూజెర్సీ), 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథలూ, కార్టూన్ల పోటీలో ఒక్కొక్కటికి రూ. 125/-లు బహుమతి పొందిన కార్టూను




* పడాల శ్రీనివాసులు, చావడివీధి, కొవ్వూరు – 524 137, నెల్లూరు జిల్లా

తేల్చుకోలేని స్థితి!

"అమ్మా, నాన్నా అంగీకరిస్తే... అందులోనూ మీది పెద్ద కులం కదా!" అన్నాను. మనుషుల మధ్య కనిపించని పెద్ద కోటగోడ కులం అనిపించిందా క్షణంలో... మా నాన్న అన్నీ విన్నాక ఒకే ఒక్క మాట అన్నాడు "బాగా ఆలోచించగలదానివి – నీ నిర్ణయం కాదనను... జీవన్ నిన్ను పెళ్ళి చేసుకోవడంలో తన ఆర్థిక స్థితి దృష్టిలో వుంచుకున్నాడేమో... నీకీ ఉద్యోగం రాకుంటే నిన్ను పెళ్ళి చేసుకునేవాడా? ఆలోచించుకో" అన్నాడు. ఎంత హేతువాది అయినా ముసలితనపు చాదస్తంతో అలా మాట్లాడారే మరి అనుకున్నాను. వెల తరువాత మాకు పెళ్ళయిపోయింది. పెళ్ళయ్యాక బి.ఎ. పరీక్షలు పూర్తిచేసి, సెకండ్ క్లాసులో పాసయ్యాడు జీవన్. మా నాన్న రికమెండేషన్‌తో ఒక ప్రైవేట్ కాన్వెంటు స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం దొరికింది. అలా ఒకటిన్నర సంవత్సరం హాయిగానే గడిచింది. ఈ లోగా 'రోహిత్' పుట్టాడు. అప్పుడప్పుడు తనకు గవర్నమెంట్ ఉద్యోగం రానందుకు బాధపడేవాడు. ఎప్పుడయినా 'ఈ రిజర్వేషనువల్లనే తనకు ఉద్యోగం రాకుండా వుందని' వ్యధకు గురయ్యేవాడు. అదృష్టం కొద్దీ ఆర్నెల్లకల్లా జీవన్‌కి రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చింది. జీవన్‌లో నూతనోత్సాహం చోటు చేసుకుంది.

జీవన్‌లో 'దళిత ద్వేషం' నివ్వ, రవ్వ ఎప్పుడు పడిందో తెలీదు కానీ 'చుండూరు'లో హరిజనుల ఊచకోత సంఘటన జరిగినప్పుడు గానీ, అది బాగా రగులుకొని బయటపడలేదు. "వీళ్ళేం తక్కువ నా కొడుకులు కాదులే రాధా! ఆ భూస్వాముల ఆడవాళ్ళని అల్లరిపెట్టి వుంటారు... తక్కువ కులం నాయాండ్లు అట్ల నిక్కీ నీలుగుతుంటే – సంఘాలు పెట్టుకోని మిడిసి పడుతుంటే నరికెయ్యకుండా వుంటారా?" అన్నాడో రోజు ఉదయమే పేపరులోని వార్త చదివి.

ఆ మాటతో "ఇదేమిటి జీవన్! నువ్వేనా ఇట్లా మాట్లాడేది?" అన్నాను ఏమనాలో తెలీక.

"రాధా! నువ్వు ఆ కులం దానివి కాబట్టి కులాభిమానం పోగొట్టుకో లేక అట్లా ఆశ్చర్య పోతున్నావు. మంచిగా వున్నంత కాలం మా వాళ్ళు మనుషులుగా చూస్తారు మించి పోయినారంటే అంతే."

కళుక్కుమంది నాకు... ఇంత ద్వేషముందా ఈ మనిషిలో అనిపించి ఏడ్చేశాను. ఒక వారం పాటు మా మధ్య మాటలు కరువైనాయి. ఆ తరువాత మరి అప్పుడెప్పుడో మండల కమిషన్ సిఫార్సుకి వ్యతిరేకంగా తలెత్తిన ఉద్యమానికి బలంగా సపోర్టు చేస్తూ రెండోసారి బయట పడ్డాడు. గవర్నమెంట్ 'ఓట్ల వేట' నాటకంలోని అంతర్భాగమే రిజర్వేషన్లనీ, అంటరాని వాళ్ళకి నిజంగా అది కన్నీటి తుడుపేనని నేను ఎంత మొత్తుకున్నా జీవన్ చెవుల కెక్కనేలేదు.

* * * * *

ఆ మరుసటి రోజు సాయంత్రం ఆఫీసునించీ ఇంటికొస్తూనే మెట్లపైనే కూచుని వున్నాడు రోహిత్. మా ఇద్దర్లో ఎవరో ఒకరు ఆఫీసు నుంచీ వచ్చేవరకూ రోహిత్‌ని పక్క ఇంట్లో వుండేలా ఏర్పాటు చేశాను. అయినా ఒక్కోసారి ఎందుకో మెట్లమీదనే కూచుండి పోతాడు వాడు. ఏరా! ఎంతసేపయింది వచ్చి! అన్నాను. 'చాలా సేపయ్యింది' అన్నాడు వాడు. తాళం తీస్తుంటే నాకొంగు పట్టుకునే వున్నాడు వాడు.

"అమ్మా! మా బళ్ళో నాకు పుస్తకాలు, కొత్త బట్టలూ ఇచ్చినారు ఇవిగో" అంటూ ఇంట్లోకి వెళ్తూనే బ్యాగ్ తీసి చూపించాడు. ముతకగా వున్న ఆకుపచ్చటి నాలు చొక్కా, ఖాకీ నిక్కరూ... పదేళ్ళ పిల్లాడికి సరిపోయే డ్రస్సు అది. తెలుగు బళ్ళో చేర్పిస్తే పుస్తకాలూ, బట్టలూ ఇస్తారన్న మాట! అయినా నా మనసు ఎందుకో ఏదోలా అనిపిస్తోంది. లేని వాళ్ళనుద్దేశించి గవర్నమెంట్ ఇస్తోందేమో. అంతో ఇంతో కొనగలిగిన స్తోమత వున్న వాళ్ళం, మనం తీసుకోవచ్చా? ఇద్దరం ప్రభుత్వోద్యోగులమై వుండీ, ఇట్లా ప్రభుత్వం సొమ్ముని వృధా చేయడం మంచిది కాదనిపించింది.

రాత్రి భోజనాలయినాక రోహిత్‌గాడికి బళ్ళో ఫ్రీగా బట్టలూ, పుస్తకాలూ ఇచ్చిన విషయం చెప్పాను జీవన్‌తో.

"సర్లేవే – ఇస్తే ఇచ్చినారులే... నీ కొడుక్కి ఒక్కడికే ఇచ్చినందువల్ల గవర్నమెంట్ దివాళా తీయదులే – నీకు ఇష్టం లేకుంటే ఏ అడుక్కునే వాడికో ఇచ్చెయ్యి" అన్నాడు సిగరెట్టు తాగుతూ.

నా మనసు కుదుట పడలేదు. అందుకే ఉదయం గంట లేటు పర్మిషన్ లెటర్ జీవన్‌తో పంపించి స్కూలుకు వెళ్ళాను.

నేరుగా హెడ్మిస్ట్రెస్ దగ్గరికిపోయి విషయమంతా వివరించాను. "ఈ బట్టలూ, పుస్తకాలూ లేనిపిల్ల వాడికి ఇవ్వండి పొరపాటున మా వాడికి ఇచ్చారు" అన్నాను.

"మేము పొరపాటు పడలేదమ్మా... మీ పిల్లవాడు 'ఎస్సీ' కాబట్టి వాడి కోటాకు వచ్చిన పుస్తకాలు, బట్టలూ ఇచ్చాము" అంది హెడ్మిస్ట్రెస్.

"వాడు 'ఎస్సీ' అని ఎవరు చెప్పారు?"

"వాళ్ళ నాన్నే రాయించారు 'అప్లికేషన్‌లో 'ఎస్సీ' అని" అందామె.

నా తల దిమ్మెక్కిపోయింది. *

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. Street

______________________ City State/Zip Code

PHONE: ______________________ Home Office

OCCUPATION: ______________________ Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:
Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

# తెలుగు కళా సమితి

సమర్పించు

## యువనామసంవత్సర దీపావళి సంరంభం

## కూచిపూడి నృత్యపోటీలు

నవంబరు 5, ౧౯౯౫, శనివారం

న్యూబ్రన్స్‌విక్ ఉన్నత పాఠశాల, లివింగ్‌స్టన్ అవెన్యూ

న్యూబ్రన్స్‌విక్, న్యూజెర్సీ ౦౮౯౦౧

కార్యక్రమ సంధాతలు –డా. కిడాంబి రఘునాథ్ శ్రీమతి పొన్నలూరి పార్వతి

నృత్యపోటీలలో పాల్గొనువారు : చిరంజీవులు అమృత లాహిరి, కారుణ్య మానికొండ, శ్రీనివాస్ గుత్తి, హరిక చట్లపల్లి, మధుమిత లాహిరి, అనుపమ పిల్లలమర్రి, శాలిని శ్రీరామ్, లక్ష్మి రెడ్డి, స్మిత విశ్వనాథ్, చిత్ర కళ్యాణదుర్గ్, మధు పార్థసారథి, శర్మిలి నూలి

### కార్యక్రమం

| | |
|---|---|
| 10.15 | ఆహ్వానము |
| 10.20 | ప్రార్థన – శ్రీమతి రమ |
| 10.25 | నృత్య పోటీల నిబంధనలు – శ్రీమతి లక్ష్మి రావు |
| 10.35 | నృత్యం – 1 |
| 10.45 | తెలుగు కళా సమితి నివేదిక – శ్రీ శ్రీకొండ సత్యం |
| 10.55 | నృత్యం – 2 |
| 11.05 | నృత్యం – 3 |
| 11.15 | ఏకపాత్రాభినయం – శ్రీ కృష్ణ రాయబారం – శ్రీ ప్రశాంత్ కొచ్చెర్లకోట |
| 11.25 | నృత్యం – 4 |
| 11.35 | 1995 రాజాలక్ష్మి బహుమతి గ్రహీత చి. డా. అంబటి బాలమురళీకృష్ణ కు సన్మాన కార్యక్రమం |
| 11.50 | నృత్యం – 5 |
| 12.00 | మధ్యాహ్నపు విందు |
| 01.30 | నృత్యం –6 |
| 01.40 | మిమిక్రీ – శ్రీ మల్లెల రమణమూర్తి |
| 01.50 | నృత్యం –7 |
| 02.00 | 1994 రాజాలక్ష్మి సాహిత్య బహుమాన గ్రహీత – డా. పి ఎస్.ఆర్. అప్పారావు గారికి సన్మాన కార్యక్రమం |
| 02.30 | నృత్యం – 8 |
| 02.40 | నృత్యం – 9 |
| 02.50 | సాహిత్య విభావరి – శ్రీ విస్సా వజ్ఝల ప్రభాకర్ |
| 03.00 | నృత్యం – 10 |
| 03.10 | నృత్యం – 11 |
| 03.20 | నృత్యం – 12 |
| 03.30 | నాటిక – సావిత్రి సవాల్<br>పాత్రధారులు – డా. అప్పాజోస్యుల సత్యనారాయణ, శ్రీ చిట్టి శర్మ, కుమారి రమా హరి.<br>దర్శకత్వం – డా. అప్పాజోస్యుల |
| 04.30 | బహుమతి ప్రదానం |
| 04.45 | వందన సమర్పణ |
| 05.00 | కార్యక్రమ ముగింపు |

# Telugu Fine Arts Society

presents

## Yuva Deepavali Celebrations

## Kuchipudi Dance Competitions

NOVEMBER 5, 1995, SATURDAY

NEW BRUNSWICK HIGH SCHOOL

LIVINGSTON AVE. NEW BRUNSWICK, NJ 08901

MCs - Dr. Kidambi Raghunath, Mrs. Parvathi Ponnaluri

PARTICIPANTS IN DANCE COMPETITIONS: CHIRANJEEVIS Amrita Lahiri, Karunya Manikonda, Srinivas Gutti, Harika Chatlapalli, Madhumita Lahiri, Anupama Pillamarri, Shalini Sriram, Lakshmi Reddy, Smita Vishwanath, Chitra Kalyanadurg, Madhu Parthasarathy, Sharmilee Nuli

### Program

| | |
|---|---|
| 10.15 | Welcome |
| 10.20 | Prayer - Mrs. Rama |
| 10.25 | Competition Rules- Mrs. Lakshmi Rao |
| 10.35 | Dance - 1 |
| 10.45 | TFAS Report - Mr. Satyam Srikonda |
| 10.55 | Dance - 2 |
| 11.05 | Dance - 3 |
| 11.15 | Mono Action: Srikrishna Rayabaram<br>Mr. Prashant Kocherlakota |
| 11.25 | Dance - 4 |
| 11.35 | Felicitation to 1995 Raja Lakshmi Award Winner - Dr. Balamuralikrishna Ambati |
| 11.50 | Dance - 5 |
| 12.00 | Lunch |
| 01.30 | Dance - 6 |
| 01.40 | Mimicry - Mr. Ramanamurthy Mallela |
| 01.50 | Dance - 7 |
| 02.00 | Felicitation to 1994 Raja Lakshmi Literary Award Winner: Dr. P.S.R. Appa Rao |
| 02.30 | Dance - 8 |
| 02.40 | Dance - 9 |
| 02.50 | Sahitya Vibhavari - Dr. Vissavajjhala Prabhakar |
| 03.00 | Dance - 10 |
| 03.10 | Dance - 11 |
| 03.20 | Dance - 12 |
| 03.30 | Play - "Savitri Savaal"<br>Cast: Dr. Satyanarayana Appajosyula, Mr. Sarma Chitti, Miss Rama Hari<br>Director: Dr. Appajosyula |
| 04.30 | Prize Distribution |
| 04.45 | Vote of Thanks |
| 05.00 | Program Completion |

## *Post dinner discussions on old age in America and retirement planning*

*This is a collection of opinions expressed in our post dinner and lunch discussions*

,Many first generation Indian who came over here in early 70s are getting older, reaching golden age, becoming senior citizens Ready for heart attacks and in feature to Nursing Homes.. We need to think about save some money ,Plan how and where to Spend our old age?.

It is unpleasant to discuss these topics , appaears like a life insurance sales an talk.
Having seen some of our friends passaway unexpectedly . , Members of their family getting stranded, we thought at least we should raise some AWARENESS We have no qualification to write about this, we are not CPAs. These are just a random collection of our thoughts.. THE *GOLDEN* AGE though pleasant to look for with no job related stress and free time here we can age with degnity, more relaxed, stronger in spirit, Having accomplished few things in our life will be a source of happiness to ourselves and those around us. HoweverThere are some preparations for us to make for the last chapter of of our life.

America is a visha valayam. It is a cob web . When once we get tangled in it, difficult to get out. While We have no control over the way the events will shape up in our lives,. A plan and savings for retirement is like carrying a umbrella. rather than raiding a wave.

First step is Getting our will drafted, and estate palnning
We should not keep - will- in a bank safety deposit box as assets will be frozen and access to assets will be denied. The will can be changed any time. Keeping all our money and property in Joint accounts,. makes finances accessable,. to the other at times of need. Assuptions are We will retire between 60-65 years and live for another 10 yearsStill the lawers will suck our money as it happened to our friends.

Off both of us when one passes away first, We have to make plans where the surviving partner will live . (with children, separately by self, senior citizens home , colony ,or nursing home etc etc )
Estate planning is needed to avoid paying hefty taxes to the Government..
Arrangements should be made for finances and other needs of the surviving partner to be taken care of.
Options here in USA
Any plans for a Indian senior citizens home or colony? or a laungauge or community based colonies or Nursing Homes ? Such as Andhra vrudhha colony etc? in Florida, New Mexico,California or .time sharing retirement homes.
If that happens We all can hire a cook, WATCH A COLLECTION OF VIDEO TAPES, SUBSCRIBE TO INDAN MAGAZINES. Watch Gundamma katha or Sholay for the 10th time with thick soda glasses., Engage in Great gossip, May be discuss Gita . Some of our own Doctors can take care of us. We can even have a resident senior citizen physician. May be we are dreaming.
we may be fighting there too , with complaints, forming groups based on our differences in laungauge, state in India, food habits, misunderstandings due to our genetic abnormality and egos.or perhaps having experienced a empty nest before we may even a good time .
Going back to India. These are the only options we can think.
Living by our selves in India .Visiting USA every year to see our children.
Living in a senior citizens home or a Nursing home for NRI s in Inidia, I heard they are coming up now.
Any NRI retirement homes in India? Any one working on such project ?
Some of us dream of going back to India.?

Continued in next page

*Medicare suplementary Insurance.* The way the health care costs are going up 1500 dollars per person per year.20 k for 2 of us for life time.. .Also includes allowences for any out of pocket health related expenses.
*Emergency fund.* No touch reserve fund for unexpected emergencies. 5 to 10 K.

Last rites. Jatasya maranam Dhruvam. Man is a mortal.. Though it sounds bad even to mention this , it is a reality of life.. Electric crematorium fees, Minimal body preparation and other incidental expenses. Ambulance , funeral home expenses .( No burial plot or embalming charges included) . Americans plan and purchase a burial plot and some even prepay the funeral expenses.

Our Assets : Keogh, pension plans, IRA, annuity funds, stocks etc. Add our Social security benifits. and savings. Compare the total to projected post retirement expense costs.
Nursing home charges: 1200 dollars per month.There may be some point in our life W hen we canot take care of ourselves.Some Indians already kept their parents in a nursing home.The parents who came aver here are complaining of boredom. How Long ?
.We did nothing for our parents. So We canot expect financial help from our kids or assume they will take care of us When we get old and take care of ourselves..
Annadanam on Aniversaries. payment of 3 to 4 hundred dollars in some Matham or temple for Annadanam( feeding the poor) on 2 aniversaries. annually to be done on the day of our Transition. Kids do not perform Taddinams. Pre paid by us. Check whether any payments left on our presant house, Condo or Apartment. and use the difference in caluculating our retirement funds
*The above list is generic and need to be tailored for every Individaul., their life style and savings*

Instructions to be left

A Code or No code in ICU. Do we want the Greedy Docs insert 10 tubes in all our orifices ? We know where Radiologists insert tubes for Barium enema. Every specialist got some tubes or light- scope to see and make money even on a 90 year old.
B Life supporting measures such as artificial ventilators . Do we want them ?
C Location of Insurance policy, Will location of deeds, designated beneficiarry, other financial documents. Keys for deposit boxes.
*D If in a charitable mood , since We canot take our money ,valet & savings when We leave this planet,* giving some money for our favourite charity such as school, temple, or for some noble cause. If our kids married a local , with whom , we canot get along, then give -------------. Mr. M. Dharma Raja canot be bribed. God is is the best CPA. He is keeping accounts of all our activities.
*E Designate where our Ashes to be sprinkled, Ganga, Kaveri,Krishna, Godavari, Pacific or Atlantic ocean.*

*Please contribute your Ideas.*
*as these are through our tunnel vision and limited perspective .Some one said :if your life is worth a dollar if you reached the age of 50 remember you already spent 75 cents" We apologise for any excesses.*

Compiled by:
Dr. Venkateswara Rao Sola
Middlesboro, KY

PLEASE SEND YOUR COMMENTS TO THE EDITOR, TELUGU JYOTHI

# గడియారం - శ్రీనివాస ఫణికుమార్ డొక్కా

ఒకే కథావస్తువును పలువురు రచయితలు, రచయిత్రులు ఎలా వర్ణిస్తారు అనే అంశంలో రవంత హాస్యం మేళవించి మీముందుంచుతున్నాను. చిత్తగించండి. ఇది కేవలం హాస్యం కోసంచేసిన ప్రయత్నమే అని విన్నవించుకుంటూ.....

అంశం : గడియారం

మొదటి రచయిత్రి : శ్రీమతి మాలతీ చందూర్

టైటిల్ : గడియారం కథ, సమయం-సందర్భం

శీర్షికనుండి...

గడియారాన్ని కనుక్కోడానికి పూర్వం నక్షత్రాలూ, సూర్య చంద్రుల సహాయంతో-చేతివేళ్ళు, కాలి వేళ్ళు కలిపి కాలాన్ని స్థూలంగా నిర్ణయించే వారు. యీ విధంగా వేళ్ళ సహాయంతో కాలాన్ని నిర్ణయించే శాస్త్రాన్ని "వేలోగణితం" అంటారు. ఈ పద్ధతిలో కాలాన్ని లెక్కించడానికి మొత్తం నలభై వేళ్ళు కావాలి. అందుకని యిద్దరు మనుషులు ఎదురెదురుగా కూర్చొని, నక్షత్రాలని చూస్తూ కాలాన్ని లెక్కించే వారు. పగటి పూట నక్షత్రాలు కనపడవు కాబట్టి, అసౌకర్యం కలగకుండా సౌరగడియారాన్ని కనిపెట్టడం జరిగింది. అంతకుముందు పగలు అసలు సమయం తెలిసేది కాదు. క్రీస్తు పూర్వం 6వ శతాబ్దంలో ఈజిప్టు లోని గాంబోరియా అనే ప్రాంతంలో మొట్టమొదటి గడియారాన్ని కనుక్కొన్నారు. దాన్ని వారు జియోలోపస్ అనేవారు. అంటే నేల గడియారం అని అర్థం. ఒక కొండ నీడ ఆధారంగా నేల మీద24గోతులు తవ్వి, వాటినుండి కాలాన్ని గణించడం దీని ముఖ్య సూత్రం. ఈ నేల గడియారమే క్రమంగా రూపాంతరం చెంది నేటి గోడగడియారమైంది. మొట్టమొదటి గడియారంలో 12 ముళ్ళు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ప్రపంచం మొత్తంమీద ఒకలక్షా పన్నెండువేల యెనిమిది వందల తొంభై మూడున్నర గోడ గడియారాలు మాత్ర మిగిలి వున్నాయి. ఆఖరు దానికి ముళ్ళు సరిగా లేనందువలన అర్థ గడియారంగా పరిగణించడమైనది. రష్యా లోని యిస్కి-వుస్కి లోని గడియారం ఈ ప్రపంచంలోనే అతి పెద్దది. దీనిలోని పెద్దముల్లు పొడవు దాదాపు 2 మైళ్ళు. మేకుల సహాయం లేకుండా ఎటువంటి గోడ కైనా యిట్టే అతుక్కు పోయే గడియారాన్ని జపాన్ వారు ఈ మధ్యనే ఇయారు చేశారు. అయితే, ఇదింకా మార్కెట్లో లభ్యం కావడానికింకా సమయం పట్టవచ్చు.

టైటిల్ : కాలహరణ రహస్యం

రచయిత : మల్లాది వెంకట కృష్ణమూర్తి

"గడియారం కాలాన్ని సూచిస్తుందే గాని, శాసించలేదు - రాబర్ట్ రాడ్ ఫోర్డ్."

చాప్టర్ 1 -

గోడకు వ్రేళ్ళాడుతున్న చిన్న గడియారం వంక చూసి చిన్నగా నవ్వుకొన్నాడు దరహాసాలరావు. ఆ గడియారం ఎప్పుడో ఆగిపోయింది. అంకెలు కూడా అస్పష్టంగా కనిపిస్తున్నాయి. కానీ దాని విలువ యీరోజున అక్షరాలా పది లక్షల రూపాయలు. అందుకే మూడోమనిషికి తెలియకుండా మ్యూజియం ఆఫీసరు పాణిగ్రాహితో బేరం కుదుర్చుకొని, దాన్ని తన స్వంతం చేసుకొన్నాడు దరహాసాలరావు. గాంధీ గారు వాడిన ఆగడియారం తనవంటి మల్టీమిలియనీర్ల యింటిలో వుండాలి గాని, అటువంటి పాడుబడ్డ మ్యూజియంలలో కాదు.

చాప్టర్-10

హల్లో.. ఫోన్ మ్రోగింది. వేగంగా రిసీవర్ అందుకొన్నాడు దరహాసాలరావు.

హల్లో, దరహాసాల రావ్ హియర్..

సార్.. నేను, సెక్రటరీ మందగమనని మాట్లాడుతున్నాను...

ఆ గడియారం గాంధీగారు వాడినది కాదట, పాణిగ్రాహి మిమ్మల్ని మోసం చేశాడు....... ఎంత పని చేశాడా దుర్మార్గుడు. అయినా అసలు నిజం తెలుసుకోనిదే నేను నిద్ర పోను. అర్జంటుగా డిటెక్టివ్ పెద్దబ్బాయ్ ని రమ్మని ఫోన్ చేయ్..

చాప్టర్ - 26

పాణిగ్రాహికి హార్ట్ఎటాక్ వచ్చి చనిపోయాడు...

సూట్‌కేస్ తెరిచాడు పెద్దబ్బాయి. దాంట్లో 2 గడియారాలూ, 2 బిల్లూ వున్నాయి.

అరె, ఈ గడియారాలు, అచ్చం నా వాటిలాగానే వున్నాయి, నీకెక్కడ దొరికాయి ? అన్నాడు దరహాసాలరావు.

ఒకటి దండి బీచ్ లో దొరికింది, రెండోది, పోర్‌బందర్‌లో ఓ పాడుబడ్డ యింటిలో దొరికింది. గాంధీ గారికి గడియారాలు పారేసుకొనే అలవాటుండేదట, అన్నాడు పెద్దబ్బాయ్.

మరి, ఆ బిల్స్ అనడిగాడు దరహాసాలరావు.

నా ప్రయాణం ఖర్చులూ, లాడ్జి ఖర్చులూ... అంటూ నవ్వేశాడు పెద్దబ్బాయ్....

చాప్టర్-100

ద.హా.రావ్ : నువ్వు చెప్పేదినిజమా !

పెద్ద : అక్షరాలా నిజం, కావస్తే, సుల్తాన్ బజార్ లో చమన్ లాల్ బొమ్మ దాటాక కుడి వైపు మూడో సందులో, రెండో షాపులో వెదకండి. ఇలాంటి గడియారాలు కావలసినన్ని దొరుకుతాయక్కడ..

ద.హా.రావ్ : మరి నువ్వు నాకెందుకు అబద్ధం చెప్పావు ?

పెద్ద : అది నా హాబీ....

చాప్టర్ - 226

పాత వస్తువులపై తనకుండే పిచ్చి మోజుని దూరం చేసి, వాటిపై ఖర్చు చేసే ధనాన్ని అనాథలకిమ్మని హితబోధ చేసిన పెద్దబ్బాయ్‌ని మనసులోనే అభినందించాడు దరహాసాలరావు. ఆరోజు పేపర్ దిరగేస్తూంటే ఓ వార్త అతని దృష్టినాకర్షించింది....

స్వర్గీయ ఇందిరాగాంధీ గారు వాడిన గడియారం గల్లంతులో మ్యూజియం అధికారుల హస్తం...

నాన్నా.. టైమెంతయింది.. అంటూ మెట్లు దిగి వస్తున్న కూతురి వంక చూస్తూ నవ్వుకొన్నాడు దరహాసాలరావ్.

(సశేషం...)

టైటిల్ : ఆడ గడియారం

రచయిత్రి : శ్రీమతి మల్లాది సుబ్బమ్మ

అసలీ గోడగడియారాన్ని ఒక మగవాడు కనుక్కొన్నాడు. పురుషాహంకారానికీ, అతడి విచ్చలవిడి తనానికీ, స్త్రీలపై అతడు సాగించే దౌర్జన్యాలకీ ప్రతిబింబమే యీ గోడగడియారం. ఈ గడియారంలో పెద్ద ముల్లు పురుషుణ్ణీ, చిన్న ముల్లు స్త్రీని సూచిస్తాయి. అణకువ, నెమ్మది తనం స్త్రీకి సిరులని చెప్పి, స్త్రీని వంటింటి కుందేటిని చేసిన మగవాడు, కావాలనే చిన్నముల్లుని గంటల ముల్లుగా వుంచాడు. స్త్రీ తన కన్నా వేగంగా ముందుకు పోవడం అతడేనాడూ సహించలేడు. చిన్న ముల్లుపై ప్రేమను నటించి, దగ్గరకు చేర్చుకొని, అవసరం తీరి పోగానే, అన్నీ మరచి పోయి, పారిపోతుంది పెద్దముల్లు. పెద్దముల్లుచెప్పే కల్లబొల్లి మాటలన్నీ నిజాలని నమ్మి అతణ్ణి అక్కున చేర్చుకొంటుంది చిన్నముల్లు. అవసరం తీరగానే మళ్ళీ కథ మొదటికొస్తుంది. ఈమోసం యింకా ఎన్నాళ్ళో సాగదు. సాగనీయకూడదు. పెద్దముల్లు చిన్నముల్లుమీదపడ్డా, చిన్నముల్లు పెద్దముల్లుమీదపడ్డా కనబడకుండా పోయేది చిన్నముల్లేనని స్త్రీలంతా గ్రహించాలి. చిన్నముల్లు, పెద్దముల్లు కన్నా వేగంగా ప్రయాణించే రోజు దగ్గర్లోనే వుంది. ఆనాడు, వేయి పెద్దముళ్ళు కలసి వచ్చినా చిన్న ముల్లు గతిని ఆపలేవు. అసలు పెద్దముల్లే లేకుండా చిన్నముల్లు తోటే నిమిషాల్నీ, గంటల్నీ, రోజుల్నీ, యుగాల్నీ చూపించే గో(ఆ)డ గడియారం కనుక్కోవాలి. ఆ పని స్త్రీలే చేయాలి. మగజాతికి శాశ్వతంగా బుద్ధి చెప్పాలి. ఆనాడు ప్రతి ఆడదాని యింటా ఆ(డ) గడియారం జేగంటలు కొడుతూనే వుంటుంది.

*******

* *This article was first published in "Indra Dhanush", Dasara-Dipavali '95 special magazine of the telugu people in and around Atlanta. Republished with author's consent.*
*- Editor*

## FOUNDATION AWARDS SCHOLARSHIPS TO CHAMPIONS

**PRESS RELEASE - September 15, 1995** (page 2 of 3)

The North South Foundation, whose mission is to recognise and promote excellence among children, has initiated a nation-wide, spelling and vocabulary (word definition) contests for the benefit of all Indian-Americans in 1993 to improve children's vocabulary and systematically prepare them for obtaining better scores in the aptitude tests such as SAT and ACT. A good SAT/ACT score would improve their prospect of securing admission to recognised universities and of obtaining scholarships. Every year the Foundation awards 1st, 2nd, and 3rd prize scholarships of $2,000, $1,000 and $600 respectively to winners in both spelling and vocabulary categories. To date, the Foundation had awarded a total of 21 scholarships amounting to $25,200 to the top three winners of these contests. The scholarships are redeemable in the first year of college of the recipient.

For further details regarding this and next years contests please contact Dr. Murali Gavini at 908-464-4159 or Dr. Ratnam Chitturi at 708-323-1966.

## EDUCATION - WHY NOT A COMMUNITY CONCERN ?

**Press Release - September 15, 1995** (Page 3 of 3)

Telugu-Americans did exceedingly well in the national finals of this all Indian-American contest with Anita Devineni, Sriram Eleswarapu, Sudhir Potru and Kiran Kilaru claiming 2nd, 6th, 7th (a tie) places in the spelling bee; and Prasanthi Thotakura, Suhitha G. Reddy, Arvind Jammalamadaka, Srithi Vangala and Aparna Nancherla claiming 1st, 3rd, 4th, 7th and 8th places in the vocabulary finals.

Part of the credit for the exceptional performance of our Telugu children clearly goes to the Telugu Association members and its officers in Detroit and Dallas who took great pains to publicize this contest and the result was astounding, to say the least. This is a lucid illustration in which a few fine individuals demonstrated beyond doubt that Telugu Associations can not only promote cultural preservation but also ensure the well being of our community.

Telugu-Americans donated nearly one-half of a total of nearly one hundred millions dollars spent so far in constructing about fifty temples in this country. Indeed, we have done a laudable job in preserving our religion in this country. Many of us play Tennis and Softball with our children although these sports are taught very well at our public schools. But yet many of us think that the public schools are taking good care of our kids education and that we don't have to augment these efforts through contributions to the community in cash or kind. Many of us apt to think that Telugu families are well to do financially, most of Telugu kids go to ivy league schools, plenty of public money is around for children to get scholarships or loans, and, last but not the least, plenty of jobs when they leave colleges. This is only true in the case of a very small minority of our children. So it is very important for all of us to work extra hard in seing that every child reaches his or her maximum potential.

The Foundation is awarding 1995 spelling and vocabulary contest prize scholarships solely based on voluntary contributions (fully tax-deductible) from the Indian-American community at large. Prospective donors please call Dr. Murali Gavini at 58 Crane Circle, New Providence, NJ 07974. Tel# 908-464-4159 or Dr. Ratnam Chitturi at 708-323-1966 to pledge your support. Please call - the Foundation needs your help!!

**Dr. Appajosyula Satyanarayana**, our life member and professor of computer science at Stevens Institute of Technology, Hoboken, NJ was awarded an honorary master of engineering degree at Sept. 7, 1995 at function amrking ghe beginning of Stevens' 123rd year.

The honorary degree was given in crecognition of Satyanarayana's commitment to educatiion and for his notable contribution to the field of Computer Science. he is one of the nation's leading researchers int he areas of graph theory and network reliability. His innovative teaching abilities emphasize both theory and practice and garner top course evaluations in introductory and specialized courses. He also received the 1989 Alexander C. Humphrey Distinguished Teacher Associate Professor Awad and shared the 1988 Jess H. Davis Research Award. He is also the former guest editor for the *IEEE Transaction on Reliability* and a past associate editory of research journal *'Networks'*.

Satyanarayana has earned degrees in Mathematics and Physics from Andhra University and his doctorate in Physics from JNTU in India. He was a research engineer at the the Operations Research Centre at the UCLA, Berkeley. In 984, after a successful tenure as an Asst. Prof. at the U of Wisconsin, he joined Stevens Institute of Technology and in 1990, was named as a Prof. of Comp. Science.

మన సంఘ యూవజ్జీవసభ్యులు డాక్టర్ అప్పాజోస్యుల సత్యనారాయణ గారికి న్యూజెర్సీలోని స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు గౌరవ మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ డిగ్రీని ప్రసాదించారు. ఆయన అక్కడ కంప్యూటర్ సైన్స్ శాఖలో ఆచార్యులుగా పనిచేస్తున్నారు. ఈ అవార్డులేగాక ఆయన మన సంఘకలాపాలలో ముఖ్యంగా నాటికలలో పాల్గొనడం, దర్శకత్వం వహించడమేగాకుండా ఎన్నో బహుమతులను స్వీకరించారు. ఆయనను తెలుగు కళాసమితి అభినందిస్తున్నది.

Smt. Rathna Kumar, our life member, popularly known as Rathna Papa, was recently given the India Culture Center's prestigious award for Outstanding Community Service in Houston. Rathna, who has over 3000 dance performances across The world, is the directory of "Anjali", Center for Indian Performing Arts in Houston which completed 20 years of commitment promoting the traditional excellence Art and Culture. TFAS congratulates Rathna Kumar.



Hon'ble Swashpawan Singh, Indian Consul General, Houston, Rathna Kumar and Mr. Krishna Rao, President of ICC.

మన సంఘ యూవజ్జీవసభ్యురాలు శ్రీమతి రత్నాకుమార్ కు ఇండియన్ కల్చరల్ సొసైటీ హ్యూస్టన్ వారు ప్రముఖ సంఘ సేవకురాలుగా గుర్తించి బహుమతినిచ్చారు. శ్రీమతి రత్న ప్రముఖ కూచిపూడి నర్తకి. "అంజలి" అనే నృత్యసంస్థను గత ఇరవై సంవత్సరాలుగా నిర్వర్తిస్తున్నారు. ఆవిడను తెలుగు కళాసమితి అభినందనలను తెలుపుతున్నది.

**The North South Foundation** held the championship finals of its 3rd Annual Spelling Bee, for children below 12 years and vocabulary contest for children between 12 and 14 yrs. of age at the AT&T auditorium in Naperville, IL. Sixty regional winners representing 18 centers across the US participated. The contest was officiated by two bright Scripps Howard Spelling Bee champions, Srinivas Ayyagari of Memphis, and Arnab Ray of New Orleans. Mrs. Ramamani Ayyagari helped as a Technical Consultant. Eleven year old Shiva Sharma claimed the championship. Anita Devineni of St. Louis, MO claimed 2nd place and 11 year old Hirsh Sandesara of Glen View, IL was placed the third.



Paturi family raised the most money for the needy students.



Anita Devineni, daughter of Venkat Rao and Vijaya Kumari of St. Louis, MO was placed 2nd for the third year in a row in the national spelling bee conducted by the North South Foundation.

### శ్రద్ధాంజలి

విశాఖపట్టణంవాస్తవ్యులైన శ్రీ దామెర్ల వీరప్రతాప్‌గారు అక్టోబరు17న తమ స్వగృహంలో స్వర్గస్తులైనారు. ఆయన ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌సంస్థలో డివిజనల్ ఇంజనీరుగా పదవీవిరమణ చేసి హిందుస్తాన్ పాలిమర్స్‌లో చీఫ్ ఇంజనీరుగా పని చేశారు. ఆయన కుమార్తె శైలజ మన తెలుగు కళా స్మృతి శాశ్వతసభ్యులైన సోమయాజుల చలపతిరావుగారి సతీమణి. మన తెలుగుజ్యోతిలో చాలారచనలు కూడా చేశారు.

న్యూజెర్సీ కథల పోటీలో రూ. 1,000/-ల బహుమతి పొందిన కథ

– టి.వి.పద్మావతి

నాకు పరిచయమైన మగ పురుగుల్లో రాజారావు కాస్తంత ఉన్నతమైనవాడు. అతనికి వచ్చిన 'కష్టం' మరే మగాడికైనా వచ్చి వుంటే ఎగిరి గంతేసే దాన్ని. తిక్క కుదిరిందని సంబరపడి పోయేదాన్ని.

రాజారావును చూచి సముదాయించి రావాలనిపించింది.

వెంటనే నెల్లూరు బయల్దేరాను.

మా ఆడాళ్ళు చాలా విచిత్రమైన వాళ్ళు. ఎవర్ని వొదలాలో, ఎవర్ని వుంచుకోవాలో సరిగా తేల్చుకోలేరు. లేకపోతే రాజారావు భార్య లేచిపోవటమేమిటి?

నేను ఉద్యోగంలో చేరిన కొత్తల్లో నన్ను ఆకర్షించిన వాడు రాజారావు ఒక్కడే. అంతకు ముందు యూనివర్సిటీలో, ఇళ్ళ దగ్గర పరిచయమైన మగపురుగులకు చాలా వరకు భిన్నమైన వాడు రాజారావు.

నేను ఈ మగాళ్ళను ఒక ఆట ఆడించిన దాన్నే. ఉద్యోగంలో చేరిన మొదట్లోనే ఇద్దరు ముగ్గుర్ని 'డంకీ' కొట్టించి నవ్వుకున్నాను. రాజారావుని కూడా ఒక చూపు చూద్దామని అనుకున్నాను. ఎంత దగ్గరకు వెళ్ళినా అవసరం లేకున్నా చేతి వేళ్ళు తగిలించినా పట్టించుకునే వాడు కాదు. నిజం చెప్పొద్దూ! అలా నిర్లక్ష్యం చేస్తున్నందుకు కోపం రావలసింది పోయి, కాస్త ఇష్టం ఏర్పడింది.

చిన్నగా అతన్ని లైన్లోకి దింపబోయి నేనే అతనికి దగ్గరైపోయాను.

ఆడది ధైర్యంచేసి తన ఇష్టాన్ని తెలియజేస్తే అంగీకరించని మగవాడెవడైనా ఈ భూమ్మీద వున్నాడా? రాజారావు కూడా మగాడే కదా!

చూపులు, నవ్వులు దాటి ఎవరూ లేనపుడు 'ముద్దు' పెట్టుకునే దాకా వ్యవహారం నడిపించాను. నేను కూడా ఇష్టంగానే ముద్దులిచ్చాను. మనసు లేకుండా ముద్దులిచ్చేటంత చెడ్డదాన్ని కాదు.

అప్పుడే చాలా విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది.

ఆఫీసు వ్యవహారాల మీద వస్తున్న 'చంద్రకాంత్' అనే కుర్ర కాంట్రాక్టరు నా చూపుల్లో చిక్కుకుని గిలగిల లాడుతున్న విషయం ఆలస్యంగా గ్రహించాను.

'పెళ్ళి చేసుకుందాం' అన్నాడు.

పళ్ళు రాలగొట్టుకోటానికి ఏ రాయి అయితేనేం? కానీ నా మనసు మాత్రం 'కాస్ట్లీ'రాయితోనే కొట్టుకుంటే బావుంటుందనిపించింది.

అదీగాక రాజారావుని చేసుకుంటే ఏం లాభం? చాలీ చాలని జీతాలు, ఆశలు, కోర్కెలు.



పెద్దగా కూడా ఆలోచించలేదు.

చాలా మామూలుగా రాజారావుతో చెప్పాను. నా పెద్ద కళ్ళు అమాయకత్వాన్ని అద్భుతంగా ప్రదర్శిస్తాయని నాకు తెలుసు.

రాజారావు కూడా ఆశ్చర్యం ప్రకటించలేదు. నా అంత మామూలుగానే అంగీకరించాడు.

'నీ జీవితం, నీ ఇష్టం' అన్నాడు హృదయపూర్వకంగా.

తరువాత నా వివాహం చంద్రకాంత్‌తో వైభవంగా జరిగిపోయింది. ఉద్యోగం మాత్రం ఎలాంటి స్థితిలోనూ వదులుకోనని ముందుగానే చెప్పేశాను.

రాజారావు ట్రాన్స్‌ఫర్ పెట్టుకుని నెల్లూరు వెళ్ళిపోయాడు.

తరువాత పెళ్ళి చేసుకున్నాడని, ఒక బాబు కూడా పుట్టాడని సాటి ఉద్యోగుల ద్వారా తెలిసి మనస్ఫూర్తిగా ఆనందించాను.

అంతా కలలాగా గడిచిపోయినట్లయింది.

ఇంతలో పిడుగులా ఈ వార్త.

జీవితం నేర్పిన ఎన్నో అనుభవాల ద్వారా మనసు మరింత పరిపక్వత చెందింది. ఎప్పుడైనా మల్లెల వేళ, వెన్నెల రాత్రులు రాజారావు తళుక్కున మదిలో కదలాడేవాడు. ఒకసారి వెళ్ళి పలకరించి వద్దామా? అనిపించేది. అంతలోనే మళ్ళీ రొటీన్ లైఫ్‌లో పడి ఆ విషయానికి అంతగా ప్రాధాన్యత ఇచ్చేదాన్ని కాదు. చివరకు ఇలా పలకరించవలసి వస్తుందని వూహించలేదు.

* * * * *

నేను వెళ్ళే సరికి రాజారావు ఆఫీసులోనే వున్నాడు.

చెరగని దరహాసం, నెమ్మది. పలకరింపు అలాగే వున్నాయి.

నన్ను చూసి ఆశ్చర్యంతో సీట్లోంచి లేచి మరీ ఆహ్వానించాడు.

ఆఫీసు వర్క్, స్పాట్ కలెక్షన్లు, ప్రైవేటీకరణ – వీటికి సంబంధించే మాట్లాడుకున్నాం. ఆ మాటలన్నీ అయ్యాక చివరగా అన్నాను.

"కేవలం నిన్ను చూడాలని వచ్చాను"

"చాలా సంతోషం. నాకు తెలుసు ... మనుషుల్ని అంత తొందరగా మర్చిపోవు నువ్వు" అన్నాడు.

"ఇంటికి వెళ్దామా?" సందేహంగానే అడిగాను.

"ఒక్క నిమిషం" అంటూ పర్మిషన్ లెటర్ వ్రాసి ఇచ్చి నన్ను తీసుకుని ఇంటికి బయల్దేరాడు.

దారిలో ఏమీ మాట్లాడలేదు.

రిక్షాలో కూచున్నా నన్ను తాకనైనా లేదు.

మేము రిక్షా దిగేసరికి నాలుగేళ్ళ పిల్లాడు ఎగురుకుంటూ వచ్చి రాజారావుని చుట్టేశాడు. రాజారావు పోలికలతో కళకళలాడుతున్నాడు ఆ బాబు.

"మా బాబు. అఖిల్" అన్నాడు.

"నమస్తే ఆంటీ" అంటూ బుల్లి చేతులు జోడించాడు.

ఎందుకో కళ్ళు చెమ్మగిల్లినై. ఆర్ద్రంగా బాబుని ఎత్తుకుని హృదయానికి హత్తుకున్నాను.

ఇంట్లో కూచొని టీ తీసుకున్నాక, తాపీగా మాటల్లోపడ్డాం.

డైరెక్ట్‌గా రంగంలోకి దిగాను.

"ఇలా ఎందుకు జరిగింది? ఆమెకు ఏమి తక్కువ చేశావు?" అడిగాను సూటిగా.

రాజారావు కాసేపు మాట్లాడలేదు.

చిన్న నవ్వు నవ్వి –

"ఆడవాళ్ళ మనస్తత్వం అర్థంచేసుకునేంత గొప్పవాణ్ణి కాదు పద్మా. జరుగుతున్నది గమనిస్తూ 'ఓహో' అనుకుంటూ వుండటమే" అన్నాడు.

"అయాం సారీ! ఇలాంటి పరిస్థితిలో నిన్ను కలవాల్సి వస్తుందని అనుకోలేదు. నువ్వే ఏదో పొరపాటుచేసి వుండాలి. లేకుంటే ఇంత చక్కని బాబుని, నిన్ను వొదిలి ఎందుకు వెళ్తుంది?" ప్రశ్నించాను.

నా కళ్ళలోకి సూటిగా చూచి –

"చేసి వుంటానా?" అడిగాడు.

"మరి ఇదెలా సాధ్యం?"

"ఆడవాళ్ళకు అసాధ్యాలే వుండవు. అన్నీ సాధ్యాలే"

గోడ మీద వున్న పెళ్ళి ఫోటో వంక ఒకసారి చూసి –

"పద్మా! నా భార్య తెలివైంది కాదు. బాగా చదువుకున్నదీ కాదు. మధ్యతరగతి కుటుంబంలో నుంచి వచ్చింది. నేను నా హృదయమంతటితో ప్రేమించాను. ఆమె కూడా నా అభిమానానికి పులకరించిపోయింది. ఏ బలహీన క్షణాలు ఆమెను ఇలా చేయటానికి ప్రోత్సహించాయో అర్థంకావట్లేదు. నా అంత ఇష్టంగా మరొకరు చూస్తారంటే నేను వొప్పుకోను. ఇలా రాసి వుంది. అంతే" అన్నాడు.

కాసేపు ఏమి మాట్లాడాలో అర్థంకాలేదు. ఇలాంటి స్థితిలో సహజంగానే ఆమెపై కోపం, అసహ్యం కలగడంలో ఆశ్చర్యం లేదు. అతన్ని కాస్త సముదాయించాలని –

"లోకంలో ఎన్నో జరుగుతుంటాయి. మనం ఆశ్చర్యంగా చూస్తుంటాం. మన వరకు వచ్చేసరికి సంభ్రమానికి లోనౌతాము. పెద్దగా ఆలోచించకు రాజారావ్! పోతే పోయింది. ఆవిడ బుద్ధే బైటపడింది. నీ అంత గొప్ప మనసు గల అమ్మాయి దొరక్కపోదు. నువ్వు బాధపడి, పసిపిల్లాణ్ణి కూడా బాధపెట్టకు. జీవితం చాలా విశాలమైంది" అన్నాను.

ఆ మాటలకు పెద్దగానే నవ్వాడు.

"నేను అందుకు బాధపడట్లేదు పద్మా"

"మరి" అన్నాను ఆశ్చర్యంగా.

"ఆమె నీ అంత తెలివైంది కాదు. నువ్వు నన్ను వొదిలి బాగా డబ్బు వున్న వాణ్ణి పెళ్ళాడావు. అది కూడా అలాగే బాగా డబ్బున్న వ్యక్తితో వెళ్ళిపోయివుంటే అసలు ఆలోచించేవాణ్ణే కాదు. కూటికి కూడా గతిలేని ఒక వెధవతో వెళ్ళిపోయింది. పిచ్చి మొహంది. ఎన్ని ఇబ్బందులు పడుతుందో! ఏమో? తిరిగి రాగలిగితే సంతోషం. ఆ భ్రమ నుంచి బైటపడి నా దగ్గరకు రాలేకపోతే ఆమెను ఎవరు ఆదరిస్తారు? ఎలా బ్రతుకుతుంది. పిచ్చిపిల్ల."

రాజారావు నిజంగానే, స్వచ్ఛంగానే మాట్లాడుతున్నాడు.

నేను చకితనై చూస్తుండి పోయాను.

చాలా రోజుల తర్వాత మనసుకు గట్టి దెబ్బ తగిలింది.

సాయంత్రం వరకు రాజారావుతో మాట్లాడుతూనే వున్నాను. తిరిగి వచ్చేస్తూ మనసులో కదలాడుతున్న ప్రశ్నను మరోసారి గుర్తుతెచ్చుకున్నాను.

ఎవరు పురుగు?

రాజారావా?

నేనా?

రాజారావు భార్యా?

ఈ ప్రశ్నకు నేనుగా సరైన సమాధానం ఈ జన్మకు చెప్పుకోలేనేమో!...

## ఫన్నీ పన్నీ

"ఇద్దర్ని పెళ్ళిచేసుకుంటే ఏమిటి కష్టం?"

"ఏం లేదు ఇద్దరు అత్తగార్లని భరించాలి!"

*

"వారం రోజుల్లో నీ భార్య చనిపోతుంది" జ్యోతిష్కుడు చెప్పాడు.

"ఆ విషయం నాకు తెలుసు. నేను దొరికిపోతానా?"

*

"వారం రోజుల్నుంచి ఒక్క కేసు లేదు. టీ డబ్బులు కూడా రావడంలేదు" కానిస్టేబుల్ అన్నాడు.

"అలా నిరుత్సాహ పడకు. 'మనిషి' మీద విశ్వాసం పెంచుకో" హెడ్ హితవు చెప్పాడు.

'తెలుగు కళాసమితి' (న్యూజర్సీ), ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, రాజా లక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథలు, కార్టూన్ల పోటీలో ఒక్కొక్కటికి రూ. 125/–లు బహుమతి పొందిన కార్టూన్లు.




* బి.సుధీర్, బి.39/15, లాబ్ క్వార్టర్స్, హైదరాబాద్ –




* జి.రామ్‌మోహన్, 12–15–156 ఎం.కె.నగర్, ఓ.యు.క్యాంపస్, హైదరాబాద్ – 7

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

# నలుపు

నల్లవాడు 'నల్ల'[1] వాడు
వేల గోపికల చెలికాడు
నా గోడు వినే రేడు
ఇదే నా రెండు చేతుల జోడు

నలుపులోనే నాణ్యం
నల్లబొగ్గులోని కర్బనం
కాంతిని విరజిమ్మే వజ్రం
నలుపు మాత్రం నాకు ఆమడ దూరం

నల్లసముద్ర తీరపు అందం
నల్లసిరా రాత చందం
నల్లచలువ రాతి సున్నితం
నలుపు మాత్రం నాకు ఆమడ దూరం

లీలలు సల్పిన వాడు నలుపు
ఆలోచనకందని ఆకాశం నలుపు
విశ్వశక్తి ఇమిడే కాలరంధ్రం[2] నలుపు
నలుపు మాత్రం నాకు ఆమడ దూరం

కృష్టకాయం[3] ప్రయోగానికి ఉపయోగం
కృష్టకాననంలో[4] కాసారస్నానం ఆరోగ్యం
నలుపే అందానికి నిర్వచనం[5]
నలుపు మాత్రం నాకు ఆమడ దూరం

నల్లబజారులో సంచారం
రుచి మరగిన నల్లధనం అతి మధురం
నల్లవాని పుట్టినింటికి పయనం
నలుపు మాత్రం నాకు ఆమడ దూరం

1, good; 2, black hole; 3, black body; 4, Black Forest; 5, Black is beautiful

గవరసాన సత్యనారాయణ, బోస్టన్




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# Oh! It is Hollowe'en!!

**- Venkata C. Manikonda, Flushing, NY**

October 31, the eve of All Saint's day, observed with traditional games and customs. The word Hollowe'en comes from medieval England's All Hollow's eve ( Old Eng.: Hallow = Saint or something Holy). However, may have these customs predate Christianity, going back instead to Celtic practices associated with November 1 - the beginning of winter and the Celtic new year. Witches and other evil spirits were believed to roam the earth on this evening, playing tricks on human beings to mark the season of diminishing sunlight.

Bonfires were lit, offerings were made of dainty foods and sweets, and people would disguise themselves as one of the roaming spirits, to avoid demonic persecution. Survivals of these early practices can be found in countries of Celtic influence today such as the United States where children go from door to door in scary costumes demanding "trick or treat."

Witches and goblins, pumpkins, screeching owls and the masks of happy trick or treaters are the symbols of Hallowe'en. Behind all these familiar symbols of Hallowe'en are stories that go far back in history to a time when people really believed in witches and ghosts. Hallowe'en had its roots in two ancient Celtic observances: the solemn fire rites to appease Samhain, the Lord of the Dead, and the joyful feasting to celebrate the harvest. Over the centuries the two gradually blended into the holiday we know today. Real witches of the Middle Ages gathered around steaming caldrons to chant and dance. Cats were once thought to be witches in animal disguise.

The traditional colors of Hallowe'en are black and orange. These two reflect the twin roots of the ancient holiday. Black stood for death and the orange for the harvest. Plants in the garden die and turn black when turns cold. The color orange was associated with the ancient roman harvest festival of Pomona. The moon sometimes looks orange when it hangs low in the autumn sky. These traditional colors explore 'without light' and 'as by age' respectfully.

Trying to see into the future is an old Hallowe'en game. There are many ways to do it. In earlier times, a young girl would peel the skin from an apple in one piece. Then she threw the piece over her left shoulder. As it fell, it would form the first letter of her sweetheart's name. Scottish girls believed they could see pictures of their future husbands if they hung sheets in front of the fire on Hallowe'en. Other girls believed they would see their boyfriend's faces if they looked into the mirrors while walking downstairs at midnight on Hallowe'en.

In France, children begged for flowers to decorate the graves of dead friends and relatives on All Souls' Day. Archaeologists have found prehistoric graves that date back more than 60,000 years decorated with the remains of flowers.

People also wanted to remember the dead who were not saints. And so November 2 became All Souls' Day. On All Souls' Day, many people still pray for the souls of the loved ones who were dead.

In his novel **The Brothers Karamazov**, the great Russian writer Fyodor Dostoyevski gives us an interesting look at the folk beliefs of his time. It used to be the custom for Christians in Russia to have the names of departed loved ones remembered at special services for the dead on All Souls' Day. Harry Houdini was one of the most famous magicians whoever lived. People still don't know the secrets that enabled him to perform some of his great tricks. He was a great promoter of spiritualism.

Hollowe'en is a superstition. There is an old wife's tale that used to be popular in Eastern Europe. It says that babies who were born with teeth in their mouths will grow up to be witches or vampires.

In pioneer days, Americans celebrated Hallowe'en with corn-popping parties, taffy pulls, and hayride. Early 1908, some communities sought to prevent damages by giving Hallowe'en parties. In the year 1920 the residents of Anoka, Minnesota organized the first citywide Hallowe'en party.

My first and unforgettable Hallowe'en Day was October 31, 1989. I came to the United States on December 3, 1988. Back in my country I never celebrated the Hallowe'en and nor seen this type of fun and tricks. On that day in the early morning my friends scared me and cautioned me not to get scared and advised me to reach home before 6 P.M.. With fear I finished my work at office and ran to my apartment before 6 P.M.. Slowly, neighborhood children started ringing my door bell. As advised by my friends, I started offering some sweets and food to them and had some fun at that time. This went on till 9 P.M.. It was almost midnight and I was reading a book. Suddenly, I heard my door bell ringing. The moment I opened the door I saw a dark, black skeleton standing at my door and with abundant fear I ran into the bedroom and locked it. I started chanting "Hare Rama, Hare Krishna, Hare Hare." I felt that my apartment is dark and I heard some scary sounds too. I stayed in bed for half an hour and then I heard my friends laughing and making fun of me. I got up, drank a glass of water and got into the other room. I felt ashamed to stand before them as I felt that I have fallen for a Hallowe'en trick which was a success.

Next day I recollected that my friends explained to me everything about Hallowe'en day precautions except that they did not tell me that I should not open the door before watching through the peep hole. They did this intentionally and they succeeded.

OH! IT WAS MY FIRST UNFORGETTABLE HALLOWE'EN!!

*( Though this article is late for this year's Hallowe'en, we published it for information purposes.................... Editor)*

బుర్ర కథ మన ఆంధ్ర దేశంలో వినని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు. కానీ అమెరికా లో బుర్ర కథ ఏమిటి ? వంత పాడే వాళ్ళ వరుసలూ, డప్పు లతో ఉన్న ఈ క్రింది వృత్తాంం చదవండి మీ కే తెలుస్తుంది.

## చెంబులింగం కో టికెట్టు -- బుర్ర కథ

| | |
|---|---|
| అనగనగా ఓ చెంబులింగ మహాశేయుడు | |
| అమెరికా లో చదువుకని వచ్చి | ఆ ... వచ్చి |
| ఇండియన్ స్టూడెంట్స్ గ్రూప్ లో చేరాడు | ఆ ... చేరాడు |
| **తందానా .... తందానా భల్ దేవనందనావా** | *{ 2 times }* |

| | |
|---|---|
| మొదటి రొజు advisor ని కలిసెరా | |
| Assistantship ఉందని మురిసెరా | |
| అది ఎందుకో మున్ముందు తెలిసెరా | |
| **తందానా .... తందానా భల్ దేవనందనావా** | ధమ్‌కిరి తక్కరి థా |

| | |
|---|---|
| పరిపరి విధముల మన చెంబులింగం అమెరికా | |
| సంగతులు నేర్చుకుంటూ | ఆ ... కుంటూ |
| దిన దినాభివృద్ధి చెందుతున్నాడు | |
| ఎలాగయ్యా అంటే | ఎలాగయ్యా ???... |

| | |
|---|---|
| మొదటి credit cardu సంపా దించెరా | హాయ్ |
| budweiser ని advisor అని నమ్మె రా | హాయ్ |
| secretary కో smilu కొట్టి రా | హాయ్ |
| datu లని కలగని నిదురించెరా | హాయ్ |
| **తందానా .... తందానా భల్ దేవనందనావా** | *{ 2 times }* |

| | |
|---|---|
| అలా పెరుగుతున్న చెంబులింగం తన | |
| స్నేహితులతో కలిసి | ఆ .... కలిసి |
| Tourist లాగ పక్క ఊరికి Interstate మీద | |
| బయలుదేరాడయ్యా | ఏరాడయ్యా .. య్యాం ..య్యా ం.... |

| | |
|---|---|
| Steering wheelu వెనక కూర్చున్నాడు | ధమక్కు .. ధమికి |
| Gas pedal వత్తి పెట్టాడు | ధమక్కు .. ధమికి |
| **90** ని దాటి పోతున్నాడు | ధమక్కు .. ధమికి |
| Musiక్కు వింటూ ఈల వేసాడు | ధమక్కు .. ధమికి |
| **తందానా .... తందానా భల్ దేవనందనావా** | *{ 2 times }* |

| | |
|---|---|
| ఇలా పోతూఉన్న చెంబులింగం కారుని చూసిన | |
| ఓ Police **మామగారు** ఏం చేసాడయ్యా అంటే | ఏం చేసాడూ???????? |
| **ఫేళ ఫేళ ఫేళ ఫేళ** బొబ్బిలి పులి వలె | |
| Lightలు వేసాడా .... | భళా భళి |
| **ధమ్ ధమ్ ధమ్ ధమ్** ఢమరుకనాధం | |
| Soundలు చేసాడా .... | భళా భళి |
| **ధిమ్ ధిమ్ ధిమ్ ధిమ్** Stop Stop అంటూ | |
| Signal చేసాడా .... | భళా భళి |
| **తందానా .... తందానా భల్ దేవనందనానా** | ధమ్‌కిరి తక్కరి థా |

| | |
|---|---|
| ఆ Lightలు rear view లో చూసిన చెంబులింగం | ఆ .... చెంబులిగం |
| నీరు కారిపోయి right shoulder laneలో ఆపి | ఆ ... *caru* ఆపి |

| | |
|---|---|
| గజగజ వణకుచు నిల్చెరా | హాయ్ |
| కంటనీరును నిల్పెరా | హాయ్ |
| దేవుని స్తోత్రమప్ప జెప్పెరా | హాయ్ |

అయ్యో..... హో...., చెంబులింగంకో టికెట్టు దొరికెరా
మన చెంబులింగం కో టికెట్టు దొరికే....రా........

| | |
|---|---|
| **తందానా .... తందానా భల్ దేవనందనానా** | *{ 2 times }* |

**ధాంకిరి, ధీంకిరి ధమక్కు లక్కరి**
**థక్కరి థిక్కరి థా.......................**

వడ్లమాని విశ్వనాథ్

## వేరయా!

*తప్పుఒప్పులు రెండు ఒక్క పోలిక నుండు*
*తెలియ తెలియ తీరుతెన్నులు తేలు*
*మనుషులందు మంచిమనసులు వేరయా*
*విశ్వమంత వివిధ వన్నెల కలయికయే కదా!*

**– రమ్య**
*Byram Township, NJ*

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## చిన్న మనిషి

కరేపాకు కొనటానికి
బేరం చేస్తున్నాడు
కళ్ళల్లో అంచనాలు లేవు
పెద్దమనిషి తరహా కాడు
ఐదు గంటలకి లేచి పాలు పోయించు
కుంటాడు
అల్లం చా తాగి సముద్రం వెంట
నడుస్తాడు
ఊచల కిటికీ చెక్కసున్నం గది ఒకటి
మేడమీద
బొందులాగు పెరుగు ఉట్టి ఒక
బియ్యం డబ్బా-
ఎవర్నీ ఉద్ధరించటానికి కాదు
ఎవరికీ నిరూపించటానికి కాదు
చివరివరకూ అనామకపు
అమాయకపు పనివాడు
జ్ఞాపకాల అవమానాల ఈగలు
ముసురుతూ క్రెళ్ళ గాయాలు లేవు
యశః కాయాలు లేవు
గేయం ఒకటి ఉంది పడక కుర్చీలో
చీకటి వాలే వేళ
ఊహకీ ఊహకీ నడుమ మౌనాన్ని
జలతరంగ్ వలె మీటుతూ
నిమీలితపు కన్నులలో
నిలిచిపోకుండా నవ్వే
గేయం ఒకటి, ఇంకా
దోమతెర ఒకటి లోకం కుట్టకుండా-

ఈనాడు పేపరే రప్పిస్తాడు
ఇంటలెక్చువల్ కానే కాడు
నూతి చప్టామీద ఒళ్ళు పోసుకుని
పొద్దుటే
ఎండా నీడలలా వంతులు మారే
నొప్పినీ సుఖాన్నీ
తలకెత్తుకుని
నంది వర్ధనం పందిరికింద
నిబ్బరంగా
జీవితాన్ని అష్టాచెమ్మా
ఆడుతున్నాడు
వందిమాగధులు ఎవరూ లేరు
*జననం: 1919 పొడగట్లపల్లి
గ్రామంలో
పుట్టింది కోనసీమ మెట్టింది

న్యూఇంగ్లండ్
శాస్త్ర సాహిత్య రంగములలో
బహు కోవిదుడు
దివాకర్ల వారి ప్రియశిష్యుడు
1966లో రష్యా పయనం' అను
అట్ట వెనుక బొమ్మలు లేవు
చిరు పొత్తములు లేవు
తెలుగు భారతిని అంతర్జాతీయ
స్థాయిగా లాగలేడు
పైగా తెలకల కావమ్మతో
ఇగటాలాడుతున్నాడు
తెలుగు వెలుగుల జిలుగుల
జాబితాలోకి మరి పనికిరాడు
'బాస్టర్డైజేషన్ ఆఫ్ కాంటెంపొరేని
యస్ వరల్డ్ కల్చర్స్:
ఏ ట్రీటైజ్'
అని ఇలా ఏమీ రాయలేడు



ఇతగాడు బరాటం దుర్గారావు
స్మారక సాహితీ పురస్కారమునకు
అనర్హుడు
సైద్ధాంతిక తురంగం లేదు
?
చివరికి షష్ఠిపూర్తికి సంఘం లేదు,
కనీసం ఆధ్యాత్మిక పరంగా
వినయంగా నవ్వటం కూడా
ఎరుగని ఈ చిన్నమనిషి
నికళంక హృదయసీమలకు రాజరాజు
నిజాల నీడలు తేరే చల్లని బాట
పక్క ఒంటరి పువ్వు
నీవూ నేనూ వినవేరని నవ్వు
రాకా చంద్రుని మచ్చలు లేని
నిశ్శబ్దపు వెలుగు
రాయంచలు మరుగున తాగే
మంచు నీటి చెలమ

-------కనకప్రసాద్

**F95107202:** Brother and sister invite alliance form non-smoking, non-Bhardwaja Telugu Brahmin professionals for their fair, beautiful sister, 25, 5'4", brought up in Delhi (BS, Home Science, M.S.W)and currently working in Hyderabad. Please call (603) 999-9305.

**F95107302:** Uncle seeks alliance from professional brahmin boys for his niece, 22 yrs, 5'3", working in Hyderabad as a computer programmer/operator. Good looking, well versed in house hold chores. Please w.r.to the following address.

**M95095502:** Brother invites matrimonial correspondence from Telugu Brahmin Girls for groom, 29 yrs, 5'6", news paper reporter for a Fortune 200 group. Call (609) 27-5191 for more details.

**M95105602:** Mother, seeking alliance for her Ph.D. Engr. son (32) well settled from highly qualified, professional, good looking South Indian Vegetarian Female. Please reply with the photo for the following address.

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

---

## దసరా

అల్లుని కోరిక తీర్చలేక
మామగారు పులివేషం వేసే
ప్రేమగ ఇచ్చిన గడియారం
ఇక ఆడనని మొరాయించె
అత్తగారి వేదనలు భరించలేని
కోడలు రౌద్రరూపం దాల్చె
బావగారి తో సరసమాడగ
మరదలు కారాకిళ్ళీనిచ్చే
మత రక్కసిని జంపగ
రావణుని దహనపరచె
ప్రాణరక్షణ చేయమని
ఆయుధ పూజల చేసే
ఇన్ని సరదాలు కూర్చగ
పరదాలు తో తెగించి
కదలి రామ్మా విజయదశమి

— దూపాటి శేషకుమారాచార్యులు

*Sarapaka, AP*

## వాణిశ్రీ కవితలు

(ప్రముఖ చలనచిత్ర అభినేత్రి
వాణిశ్రీగారి స్వీయకవితలు
'తెలుగుజ్యోతి'కి ప్రత్యేకం)

5

పునర్జన్మ వాసనలు
పొడిగింపబడుతాయంటారు
వయస్సు–అనుభవం– స్పందన
అన్నీ – ఆ వాసనా పరిశేషాలా!

6

అంతర్వలయానికీ – బహిర్వలయానికీ
హద్దూ–సరిహద్దూ ఉండాలి
సన్మానాలకూ–పొగడ్తలకూ లొంగేవాడు
సరిహద్దు వలయాలులేని పామరుడు

7

చైనా చిత్రకారుడు
చెట్టు గీయాలంటే
ముందు తానే చెట్టు ఔతాడట
తాదాత్మ్యం తొలిమెట్టు ఉపాసనలో.

– వాణిశ్రీ

**Madras, India**

భావవీచిక *31*

## సుమాంజలి

ఆమె నయనం నవనీతం
ఆమె హృదయం అమృతం
ఆమె సహచర్యం మహాసాగరం
అమె అంతరంగం అగ్నిగుండం

నాకు దొరికిన స్నేహపెన్నిధి
నాలోని భావాలకు అపురూపనిధి
నన్ను నేను తెలుసుకునేరోజుల్లో
నాకు, నాలోని భావానికి స్ఫూర్తి
'జీవనసుధ' గాక వేరెవరు.....?

అక్షరమొక సుమమయినవేళ
భావవీచికలసుమాలు దోసిటనిండి
రాగసుధకు – అనురాగసుధకు
అభిమాన అనంత సుమాంజలి.

—ధనికొండ వెంకటేశ్వరి

*Hyderabad, AP*

# ఏమని పాడుదునో

తెలుగు సినిమా రంగంలో వీరికి మారుగా మరొకరు లేరు" అనిపించుకున్నవారిలో రేలంగి వెంకట్రామయ్య ఒకడు. హాస్య పాత్రలు (ఇప్పుడు మనం ఇంగ్లీషు మీడియంలో కామెడీ రోల్స్ అంటున్నవి) నిర్వహించిన అనేకుల్లో "రేలంగి" స్థానం ప్రత్యేకం. ఎప్పుడైనా అరుదుగా ఒక ఇతరేతర ప్రోద్బలంవల్ల వెకిలి చేష్టలకి దిగినా, రేలంగి హాస్యం సర్వ సాధారణంగా పాత్రాశ్రయంగా, సన్నివేశ ప్రధానంగా వుండి, తాను నవ్వకుండా ఇతరుల్ని నవ్వించే పద్ధతిలోనే సాగింది. రేలంగి గొప్ప గాయకుడు కాకపోవచ్చుకానీ అతను పాడగలడని నమ్మకంతో మ్యూజిక్ డైరెక్టర్లు అతనికి అప్పగించిన పాటలు అతను తన బాణీలో చక్కగా పాడాడని ఒప్పుకోక తప్పదు. "కామెడీ" పాటల్లో కూడా ఒక హుందాను ప్రదర్శించాడు రేలంగి.

## ధర్మం చెయ్ బాబూ!

బాబూ, ధర్మం చెయ్ బాబూ!
ధర్మం చేస్తే పుణ్య మొస్తది;
కర్మ నశిస్తది బాబూ!
కోటి విద్యలూ కూటికోసమే
పూటే గడవని ముష్టి జీవితము!
పాటుపడగ ఏ పనీ రాదాయె
సాటి మనిషిని; చావనా, బాబూ?
ఐస్‌క్రీం తింటే ఆకలి పోదు,
కాసులతోనే కడుపు నిండదు!
చేసే దానం చిన్నదె అయినా
పాపాలన్నీ బాపును బాబూ!
మీ చెయిపైన, నా చెయి కింద-
ఇచ్చి పుచ్చుకొను రుణమే బాబూ!
ముష్టి ఏమిటి దిముసలి బ్రహ్మ మన
చిట్టాలో రాసిన జమలే బాబూ!

ఈ పాట విజయావారి 'మిస్సమ్మ' లోది (1955) రచన-పింగళి నాగేంద్రరావు. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు, చాలా మందికి జ్ఞాపకం వుండే వుంటుంది "మిస్సమ్మ" చిత్రంలో విశేషం ఏమిటంటే ఒకటి రెండు తప్ప అన్ని పాత్రలూ "కామెడీ రోల్సే" ముష్టెత్తుకొనే వాళ్ళు పాటలు పాడి తమ వృత్తిని నిర్వహించడం అన్ని ప్రాంతాలలోనూ వున్నదే. కొంత మంది ముష్టి వాళ్ళు ప్రేమ పాటలూ విరహ గీతాలూ సినిమాల్లోంచి సంగ్రహించినవి పాడడం రైలు ప్రయాణాల్లో ఎదురయ్యే పరిస్థితి అయినా, ఎక్కువ మంది (పాటలు పాడే) ముష్టివాళ్ళు దేశ భక్తిపాటలో, తత్వాలో ఎన్నుకోడం యదార్థ సంస్కృతి. ఈ పాటలో పింగళి నాగేంద్రరావు "సాటి మనిషిని కదా! చచ్చిపోమంటారా?" అనీ, "ఇదంతా ఇచ్చిపుచ్చుకునే రుణానుబంధం తప్ప ముష్టి కాదు సుమండీ!" అనీ మనల్ని కన్విన్స్ చెయ్యడంతో రేలంగి ధరించిన పాత్రలో హాస్యం పొదిగారు. అంతకి అంత హాస్యమూ ట్యూన్‌లో సమకూర్చి రాజేశ్వరరావు బాణీ కడితే రేలంగి పూర్తి న్యాయం చేస్తూ పాడాడు.

"సీతారాం, సీతారాం!
సీతారాం జయ సీతారాం!!" అంటూ ఎత్తుకునే ఇంకో పాటలో సమకాలీన జీవిత తత్వాన్ని వెక్కిరింతల్లో ఇరికించి రాశారు పింగళి:-

దాబులు కొడుతూ లోక విహారం,
జేబులు కొట్టే ఘన వ్యాపారం!
గుళ్ళో హాజరు ప్రతి శనివారం,

**ఆగస్టు 10 - రేలంగి జన్మదినం-సందర్భంగా ఈ చిన్ని జ్ఞాపకం సమర్పిస్తున్నాము - ఎడిటర్**

గూడుపుఠాణీ ప్రతి ఆదివారం!
చందాలంటూ భలే ప్రచారం,
వందలు వేలు తమ ఫలహారం!
టాకుటీకుల టక్కు టమారం;
కలికాలం, మన గ్రహచారం!

సన్నివేశపరమైన న్యాయం ఒకటి ఇక్కడ కనిపిస్తుంది. ముష్టెత్తుకోడానికి రూపొందిన ఈ పాటలో 'సీతారాం సీతారాం! సీతారాం జయ సీతారాం" తప్ప మిగిలినదంతా సాధారణంగా జనం ఎవరూ బయటికి చెప్పడానికి ఇష్టపడనిదే. అందుకే ఆ పాట అయిపోయాక మాసుకుంటే 'కలెక్షన్లు' చాలా 'పూర్'గా వున్నాయని తెలుస్తుంది. టవున్‌లోనూ, సిటీలోనూ అడుక్కునే కంటే శ్రీశైలం వెళ్ళే దారిలోనో, మరో చోటనో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని చందాలు అందుకోడం మంచిదన్న అభిప్రాయం వ్యక్తపరుస్తుంది ఆ పాత్ర.

### సమానత్వం

మెతుకు మెతుకుమీద
తినేవాడి పేరు వుంటుందని
ఆస్తికుల వాదం
రేషన్ కార్డుమీద మాత్రం
రెండు కిలోలే వుంటాయని
నాస్తికుల అనుభవం-

— ఆర్. పుల్లాచారి,
హుజూరాబాద్

"పాతాళ భైరవి" (1951)లో రేలంగి పాడిన "వినవే బాలా, నా ప్రేమ గోల!"లో ఒక ప్రత్యేకత వుంది. పాట పాడుతూ "స్టెప్పులు" వెయ్యడం అప్పుడే ప్రారంభం అయిందేమో అని నా అనుమానం!

"విప్రనారాయణ" (1954) సంగీత సాహిత్యాల విందు అని చాలామందికి తెలుసు. ఆ సినిమాలో గురువుగారి 'పతనం' (అనగా-నిష్ఠాగరిష్ఠుడైన విప్రనారాయణ స్వామి వేశ్యాలంపటుడై భక్తి మార్గాన్ని విడనాడి రక్తి మార్గంలో ఇరుక్కోడం) తన స్వంత పరాజయంగా భావించిన "రంగరాజు" పాత్ర ద్వారా రేలంగి వినిపించిన పాట అతని పాటల్లో చాలా ప్రముఖంగా పేర్కొనతగింది. ఇందులో పైకి కనిపించేది హాస్యమే అయినా లోపల అంతా విషాదమే. సాకీ ఒకటి వుంది, దీనికి:-

"కొంపకు నిప్పంటుకుంటే
పై కప్పే కాలిపోతుంది
హరిదాసులను ఆడది అంటుకుంటే?
బతుకే కూలిపోతుంది!"
* ఆడది అంటే లయం లయం; ఆ నీడంటేనే
భయం భయం!
* ముక్కు మూసుకొని యోగం పట్టే
ముని రాయళ్ళకి ప్రళయం!
హరుడంతటి బల్ మగవాణ్ణే
ఆటాడించింది, ఆడది!
* కల్లా కపటం రెండు కళ్ళు
కళ్ళు భ్రమించే వాళ్ళు!




కాదయ్యోయ్ పులిహోర, పొంగలి!
గరళపు ముద్దే హరిదాసులకు! (రచన: "సముద్రాల" సీనియర్. సంగీతం: రాజేశ్వరరావు)

"కీలుగుర్రం" (1949) గుణసుందరి కథ (1948) గొల్లభామ (1946) మొదలైన సినిమాల్లో కూడా రేలంగి స్వంతంగా పాడిన పాటలున్నాయి. రేలంగి పాడినవి "కామెడీ సాంగ్సే" అయినా, అతను గాయ కుడుగా మనకి అట్టే గుర్తులేకపోయినా ఆయా సంగీత దర్శకులు "తెగించి" అతనితో ఆ పాటలు పాడించినందుకు వారి పరువునూ, తన పరువునూ నిలబెట్టాడు "రేలంగి"

— భరాగో

1. Over 100 billion galaxies. 2. Billions of stars along with gas and dust.. 3. Milky Way. 4. Over 200 billion stars. 5. It would take a jet plane 100 billion years to cross it once. 6. 1926, in America.7. Yuri Gagarin, Soviet Union in 1961. 8. Columbia, 1981. 9. Russian satellite Sputnik, 1957.10. In AU units 1 AU = 92.9 million miles that is distance between sun and earth. 11. Distance travelled by light in one year, 6 trillion miles. 12. 8 minutes 17 seconds. 13. Galileo Galiei, 1609. 14. Konsstantin Tsiolkorsky, Russia. 15. Ancient chinese. 16. Polish Astronomer Nicoaus Copernicus.17. 1960 by NASA. 18. Russian Cosmonaut Valentina Tereshkovain. 19. The main of planets made of stone and metal. 20 Icecovered rocky objects that travel very fast and in doing so the melting ice and gases form atail.

---

## ద్వీపవతి

పారదర్శకంగా పరదా కప్పుకుని
తనదైన రసవద్గంగ మధ్య
ముత్యపు శిల్పంలా తపస్సు చేసుకుంటున్న
ద్రాక్ష విత్తనంలోకి

వర్షధారకీ ధారకీ మధ్య
కోసుకుపోతున్న ఖాళీలో
దారులు వెతుక్కుంటున్న
నిశ్శబ్ద పాదముద్రాక్షరంలోకి

పాదరసం పూతరాలిన
గాజు చర్మం మసకబారిన
ట్యూబులైటు సిలిండ్రికల్ శబ్దరాహిత్యంలోకి
కరిగిపోయిన కాంతి రుతువు లాలిత్యంలోకి

ఖగోళానికి యెగిరిపోయిన అనంత సముద్రం
బుల్లి బుల్లి సముద్రాలుగా
మళ్ళీ భూగోళాన్ని చేరుకుంటున్నప్పుడు
పరిమళించిన ఏరువాక సాహిత్యంలోకి

వలయాలు వలయాలుగా
అనుభూతి శిఖరాగ్రాన్ని చేరుకున్న మౌనాలాపన
తొట్రుపడి వ్యక్తంలోకి జారుతున్న
ఉద్విగ్నతలోకి భగ్నతలోకి

శతాబ్దం తర్వాత కురిసిన వర్ష బిందువును
అపురూపంగా ఆల్చిప్పలో దాచుకుని
బాహ్యాంతర్నేత్రంలోకి
మనస్సెలయేరులోకి
స్వప్న లాలసలోకి
స్పర్శలాలనలోకి.

—త్రిపురనేని శ్రీనివాస్

## MY LOVE

**by Bulusu Lakshman**

**Like a flower blushing unseen**
**She hides her looks in her white sheen.**
**O What a blush ! I had never seen**
**So tickling a moment there had never been.**

**As I draw near, she unveils her face**
**So beautifully chiselled in all its grace**
**As if inviting a soothing kiss**
**A moment in my life never to miss.**

**First a kiss on her lips so tender**
**Then on her cheeks, which emotions can render**
**A silent embrace to clasp her heart**
**A soft corner in the secrecy of my heart.**

**ROMANCE, LOVE, POETRY-miles of these**
**Lie lined across to bear her with ease.**
**My LOVE, so lovely by far**
**To steal my heart, a lovely star.**

* * * * * *



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- **Education**
- **Business Issues**
- **Retirement Planning**
- **Tax Management**
- **Estate Planning Design**
- **Investments**

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency
Representative

Member
ASTA
American Society of Travel Agents